కర్నూలు | నంద్యాల వార్త
12 నవంబర్ , 2023 ఆదివారం పేజీలు 4

'వై ఎపి నీడ్ జగన్' పై మండి పడిన మాజీ ఎమ్మెల్యే బీసీ'

- పార్టీ కార్యక్రమానికి ప్రభుత్వ ఉద్యోగులా ..?
- సిఎం జగన్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసిన బీసీ

కొలిమిగుండ్ల, నవంబరు 11, ప్రభాతవార్త
వైసీపీ అట్టహాసంగా నిర్వహిస్తున్న 'వై ఎపి నీడ్ జగన్' కార్యక్రమంపై బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే, టిడిపి పోలిటికల్ స్టీరింగ్ కమిటీ సభ్యులు బీసీ జనార్ధనరెడ్డి మండిపడ్డారు. శనివారం మండలకేంద్రమైన కొలిమిగుండ్లలో వివిధ గ్రామాలకు చెందిన టిడిపి కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ పార్టీ చేస్తున్న దొంగ ఓట్ల నమోదు, టిడిపి సానుభూతి పరుల ఓట్ల తొలగింపుపై అప్రమత్తంగా వుండాలని, కార్యకర్తలకు దిశా నిర్ధేశం చేశారు. అనంతరం మండల టిడిపి అధ్యక్షులు మూలే రామేశ్వరరెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల రామేశ్వరరెడ్డి, విఆర్ లక్ష్మీరెడ్డితో కలిసి మీడియాతో మాట్లాడారు. వై ఎపి నీడ్ జగన్ అంటూ దేశంలో ఏప్రభుత్వం చేయని విధంగా పార్టీ కార్యక్రమానికి ప్రభుత్వ ఉద్యోగులను వాడుకోవడం సిగ్గుచేటని విమర్శించారు. దీనికి ముఖ్యమంత్రి జగన్ వెంటనే ప్రజలకు క్షమాపణ చెప్పాలని బీసీ డిమాండ్ చేశారు. రాష్ట్రనికి జగన్ ఎందుకు కావాలని ప్రజలు ప్రశ్నిస్తున్నారని, ముందుగా వైసీపీ నాయకులు వారికి సమాధానం చెప్పాలన్నారు. ప్రత్యేక హోదా తీసుక రావడంలో విఫలమైనందుకా ..?, రాజధాని లేని రాష్ట్రం చేసినందుకా ..?, పోలవరం అటకెక్కించినందుకా ..?, విద్యుత్, ఆర్‌టిసి చార్జీలు ఇష్టాను సారంగా పెంచినందుకా ..?, పంచాయతీ వ్యవస్థను నిర్వీర్యం చేసినందుకా ..?, ప్రతిపక్షాలపై అక్రమ కేసులు పెట్టినందుకా ..? ఎందుకు జగన్ రావాలి అంటూ బీసీ జనార్ధనరెడ్డి పలు ప్రశ్నలు సంధించారు. రాష్ట్రంలో పోలీస్ వ్యవస్థను అడ్డు పెట్టుకొని చంద్రబాబు, లోకేష్, ఇతర ప్రధాన నాయకులపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని

విమర్శించారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా వైసీపీకి బుద్ధి చెప్పడానికి ప్రజలు ఎదురు చూస్తు న్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కల్వటాల కామిని క్రిష్ణరంగారెడ్డి, బాస్కరరెడ్డి, మాజీ వైస్ ఎంపిపి అంబటి ప్రకాశ్‌రెడ్డి, బెలుం హుశేనయ్య, నంద్యాల ప్రసాదు, పెట్నికోట హుస్సేన్‌రెడ్డి, అందెరాము పలువురు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

అజాద్ సేవలు మరువలేనివి..!

కర్నూలు న్యూసిటి, నవంబరు 11, ప్రభాతవార్తః
భారత రత్న జనాబ్ మౌలాన అబ్దుల్ కలాం అజాద్ జయంతి వేడుకలు కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జీ టీజీ భరత్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి టీజి భరత్ పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం టీజి భరత్ మాట్లాడుత అజాద్ సేవలను గుర్తుచేసుకున్నారు. అజాద్, గాంధీజీ ఉప్పుసత్యాగ్రహంలో పాల్గొని 1930లో అరెసు్ట అయ్యారన్నారు. ఇలాంటి గొప్ప వ్యక్తి జయంతి వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. నేటి విద్యార్థులు ఇలాంటి గొప్ప నాయకుల చరిత్రను తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. భారత ప్రభుత్వ తొలి విద్యాశాఖ మంత్రిగా పనిచేసిన గొప్పవ్యక్తి అజాద్‌గా పేర్కొన్నారు. ఇక తమ తెలుగుదేశం పార్టీ మైనార్టీలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని టీజి భరత్ అన్నారు. ఈకార్యక్రమంలో నగర అధ్యక్షులు నాగరాజు యాదవ్, నేతలు జహింగీర్ బాష, మన్సుర్ అలిఖాన్,హామిద్, నయిం, గౌస్, మాబాష, బషీర్, అహ మ్మద్ అలి, ఇబ్రహిం, నౌషాద్, దస్తగిరి, అన్ వర్, యునుస్ బాష తదితరులు పాల్గొన్నారు.

"దీపావళి అంటే దీపాల వరుస, అంధకారాన్ని పారదోలేది వెలుగు..ఆ వెలుగును అందించేది దీపం..అలాగే మనిషిలోని అజ్ఞాన అంధకారాన్ని తొలిగించి జ్ఞాన జ్యోతిని వెలిగించాలనే నిగూఢార్థంతో జరుపుకునే వేడుక దీపావళి.. విజయానికి, 'నరకబాధల' నుంచి విముక్తి పొందిన సంతోషానికి ప్రతీక దీపావళి".. "చీకటి వెలుగుల రంగేళి.. జీవితమే ఒక దీపావళి.. మన జీవితమే ఒక దీపావళి.. అంటాడో సినికవి.. నిజమే అజ్ఞాన అంధకారాన్ని పారద్రోలి, విజ్ఞాన కాంతులను ప్రసరింప చేసేదే దీపావళి..తిమిరంపై సమరం సాగించి, విజయం సాధించి, వెలుగు దివ్వెలను వెలిగించేది..మన జీవితంలో కష్టాల చీకట్లు శాశ్వితం కాదు..సుఖ సంతోషాల కాంతులు వస్తాయి.. అందుకే నిరుత్సాహపడకుండ జీవనసారం సాగించాలి అనే అంతరార్థం దీపావళి పండుగ మానవాళికిచ్చే మహత్తర సందేశం..అందుకే చీకటిని తోలుతూ వెలుగులు తెచ్చే పండుగా, విజయానికి ప్రతీకగా దీపావళి పండుగను జరుపుకుంటారు.. ఒక్క మాటలో చెప్పాలంటే..మన సంస్కృతి సంప్రదాయాలకు సజీవ సాక్ష్యాలు మన పండుగలు.. వాటిలో ఆనంద ఉత్సాహాలతో జాతి, కుల, మత, వర్గ విభేదాలను విస్మరించి సమైక్యంగా జరుపుకునే పండుగే దివ్వె దీప్తుల దీపావళి..జగతిని జాగృతం చేసే చైతన్య దీప్తుల శోభావళి.. ఈ పండుగ ప్రతియేటా అశ్వయుజ అమావాస్య రోజున వస్తుంది. దీపాల పండుగకు ముందు రోజు అశ్వయుజ బహుళ చతుర్ధశి.. దీన్ని నరక చతుర్ధశిగా జరుపుకుంటారు... దీపజ్యోతిని పరబ్రహ్మ స్వరూపంగా మనోవికాసానికి, ఆనందానికి, నవ్వులకు, సద్గుణ సంపత్తికి.. నిదర్శనంగా భావిస్తారు""..

• వివరాలు 2లో

- పూసెను వెలుగుల దోసిట..
- తొలిగెను చీకటి ముంగిట..
- మనిషిలోని రాక్షస ప్రవృత్తిపై దూసిన చురకత్తి దీపావళి..
- మనుషుల బాధలను మతాబులతో మసిచేసే దివ్వెల పండుగ..
- చెడుపై మంచి సాధించిన.. విజయానికి గుర్తుగా జరుపుకునే పండుగ..
- నేడు దీపావళి..

కోసిగి, ప్రభాతవార్త :

దివ్యవెలుగుల రంగేళి.. దీపావళి..!

రైతులు సుభిక్షంగా ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

- ఈనెల 17వ తేదికి సాగునీరు : ఎమ్మెల్యే

ఆళ్లగడ్డ, నవంబరు 11, ప్రభాతవార్తః
ప్రతిరైతు సుభిక్షంగా ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని వర్షాభావ పరిస్థితుల వల్ల సాగునీరు అలస్యం అవుతుందని అందుకు రైతుకు సహకరించాలని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక వైకాపా కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 17వ తేదికి మనకు సాగునీరు అందుతుందని ఈ ఐదు రోజులు రైతులు నీటిని జాగ్రత్తగా వాడుకోవాలన్నారు. ఎగువ ఉన్నవారు నీటిని వృదాచేయకుండా జాగ్రత్తగా వాడుకొని దిగువ వారికి అందేవిధంగా చూసుకోవాలన్నారు. ఈనెల 15 నుండి వర్షం మనకు అనుకూలించాల్సిన అవసరం ఉందన్నారు. ఈనెల 27 నాటికి పూర్తి స్థాయిలో అందుతుందన్నారు మన ప్రభుత్వం వచ్చినప్పటి నుండి వర్షాభావం మనకు లేదని ఈ ఏడాది మాత్రమే మనం ఇబ్బంది పడాల్సి వచ్చిందన్నారు. ఎన్నికలు వస్తున్నాయని ఇదే అవకాశంగా తీసుకొని ప్రతిపక్షాలు బురద జల్లడం తగదన్నారు. 2008-09లో మీరే మంత్రిగా ఉన్నారు కాల్వలను ఎందుకు అధునీకరించలేదని ప్రతిపక్షాలను ప్రశ్నించారు. రైతులకు ఖచ్చితంగా సాగునీరు అందించాల్సిన బాధ్యత ప్రభుత వం తీసుకుంటుందని ఆయన తెలిపారు.

నిమ్మకు నీరెత్తిన అధికారులు..!

- తూతూ మంత్రంగా మరమ్మతులు
- ఎస్సీలంటే అంత నిర్లక్ష్యమా

అవుకు, నవంబం11, ప్రభాతవార్త:
అవుకు పట్టణంలోని ఎస్సీ కాలనీలో గత మూడు రోజులుగా తాగునీటి పైపుకు డ్యామేజ్ అవ్వడం వల్ల తాగు నీరు వృథా అవుతుంది. ఈ విషయం పై అధికారులకు ఫిర్యాదు చేస్తే అధికారులు పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని కాలనీవాసులు తెలియజేస్తున్నారు. అసలు వర్షాలులేక ప్రజలు తాగునీటి కోసం అల్లాడు తుంటే ఇక్కడ మాత్రం తాగునీరు వృథా అవుతున్నా అధికారులు పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహించడం ఆశ్చర్యంగా ఉందని తెలియజేస్తున్నారు. తాగునీటిని సేవ్ చేయాల్సిన అధికారులే నిర్లక్ష్యం వహించి వృథా చేస్తుంటే ప్రజలు మాత్రం నీటిని ఎలా సేవ్ చేస్తారని ప్రశ్నిస్తున్నారు. ఇదే సమస్య పై గత కొన్ని నెలలుగా కాలనీవాసులు ఇబ్బందిపడుతూ అధికారులకు తెలియజేసినా తూతూ మంత్రంగా మరమ్మతులుచేసి వదిలేస్తున్నారని వారు తెలియజేస్తున్నారు. శాశ్వత పరిష్కారం చూపించకుండా కేవలం బట్టలతో, పుల్లలతో పైపుకు పడిన రంధ్రాన్ని నీరు రాకుండా మూసివేయడం గమనార్హం. సమస్యను పరిష్కరించాల్సిన అధికారులే సమస్యను పుట్టించడం పట్ల కాలనీవాసులు అధికారుల తీరు పై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయం పై చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం ఎందుకు వహిస్తున్నారని అధికారులను ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఎస్సీలని చిన్న చూపు చూస్తున్నారా లేక మరియే ఇతర కారణాలు ఉన్నాయా అని

ప్రజలు ప్రశ్నిస్తున్నారు. నీరు వృథాగా రోడ్డు పై పారుతూ రాకపోకలకు ఇబ్బంది కలిగిస్తుందని మూడు రోజులుగా అధికారులకు తెలియజేస్తున్నా పట్టించుకోక పోవడం పట్ల కాలనీవాసులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని కాలనీవాసులు వాపోతున్నారు. ఇదే విషయం పై ప్రభాతవార్త అవుకు గ్రామ పంచాయతీ ఈవో అశ్విన్‌కుమార్‌ను వివరణకోరగా వెల్డర్‌ను పంపించి పైపుకు పడిన రంధ్రాన్ని వెల్డింగ్‌తో పూడ్చివేస్తామని తెలియజేశారు. కానీ 24 గంటలు గడిచినా ఆ రంధ్రానికి ఎలాంటి మరమ్మతులు చేయలేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఎస్సీ కాలనీలో మంచినీటి పైప్‌లైన్‌కు పడిన రంధ్రాన్ని పూడ్చివేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆ కాలనీవాసులు కోరుతున్నారు.

రాంకో సిమెంటు యాజమాన్యంతో..
అధికారుల కుమ్మక్కు : బిసి

: వెడల్పు తక్కువ చేసి నిర్మిస్తున్న వంతెనలు.. 10గ్రామాలకు ముప్పు
: రైతులకు అన్యాయం జరిగితే చూస్తు ఊరుకోము

కోవెలకుంట్ల, నవంబరు 11, ప్రభాతవార్త :
ప్యాక్టరీలు అవసరమే వాటివల్ల ఎంతో మందికి ఉపాధి కలుగుతుంది. కాని అదే సమయంలో రైతుల సమస్యలను అర్థము చేసుకోవాలి.. కాని ప్యాక్టరీ యాజమాన్యంతో ఇరిగేషన్ శాఖ అదికారులు కుమ్మకై రైతులకు అన్యాయం చేసే ఊరుకోమని బనగానపల్లె మాజీ యంయల్ఎ బిసి జనార్దనరెడ్డి అన్నారు. రాంకో సిమెంటు ప్యాక్టరీకి సంబందించి సరుకులు ప్యాక్టరీ నుండి ఇతర ప్రాంతాలకు ఎగుమతి కావాలంటే రైల్వే లైనుతో లింకు కావాలి. అందు కోసం సంజామల వద్ద ఉన్న రైల్వే లైనుతో లింకు ఏర్పాటు కోసం ప్యాక్టరీ యాజమాణ్యము రైతుల భూములను కొనుగోలు చేసి వారికి నష్ట పరిహారము కూడ అందించింది. అదే సమయంలో ప్రభత్వమునకు సంబందించిన పాలేరు వాగుపై వంతెన నిర్మాణాలు రెండు మూడు చోట్ల ఏర్పాటు చేయాల్సి ఉంది. ఇందు కోసం యాజమాణ్యంనకు కోట్లు ఖర్చు అవుతాయి. అది వారి సొంత సమస్య అయితే వారు ఏర్పాటు చేసే వ ంతెన వల్ల అయా గ్రామలు, అ గ్రామాల పొలాల భద్రను కూడా చూడాల్సి ఉంటుంది. అందులో బాగంగా సంజామల గ్రామ వెలుపల పాలేరు వాగుపై వ ంతెనలు నిర్మాణము చేపట్టుతున్నారు. అయితే ఇక్కడి ఇరిగేషన్ శాఖ, ప్యాక్టరీ యాజమాణ్యమునకు ప్లాను అప్రూవలు ఇవ్వడము జరిగింది. దీనితో నిర్మాణము చేపట్టుతున్నారు. అయితే దీనికి నిర్మాణము చేపట్టితే ఇక్కడ పొలాలకే కాకుండా సంజామల గ్రామంలోకి నీరు చేరుతుందని గ్రామస్తులు బిసిజనార్దనరెడ్డి విన్నవించారు. రైతుల విజ్ఞప్తి మేరకు శనివారము మధ్యహ్నము 2గంటలకు కొలిమిగుండ్ల నుండి బిసి సంజామల వద్ద పాలేరు వాగుపై రాంకో సిమెంటు ప్యాక్టరీ నిర్మిస్తున్న రైల్వే వంతెలను పరిశీలించారు. అనంతరము అయన విలేకర్లతో మాట్లాడుతూ ఎంతో వెడల్పుతో నిర్మాణము చేపట్టాల్సిన వంతెన పనులు పూర్తిగా తక్కువ వెడల్పు చేసి నిర్మాణము చేస్తున్నారని ఇది మంచి పద్ధతి కాదన్నారు. దీనికి వల్ల ఇక్కడ రైతుల పొలాలే కాకుండా గ్రామంలోకి వరద నీరు చేరుతుందని చెప్పారు. ఒక్క సంజమాల గ్రామంలోని రైతులే కాకుండ మండలంలోని వసంతాపురము బొందలిన్నె హోత్రమాన్‌దిన్నె కమలపురి, ముదిగేడు. ఎగ్గోని, ముచ్చల పేరి, కొత్తపేట సంజామల, ఉయ్యాలవాడ మండలంలోని కొత్తపల్లె, అల్లూరు, గ్రామాలో పాలేరు వాగు అనుసందానము చేసుకుని వ్యవసాయం చేస్తున్నారని చెప్పారు. మీరు వ ంతెనలు ఇరుకుగా నిర్మాణము చేపట్టితే ఈ 10గ్రామాలకు రైతుల పొలాలు మునకకు గురి కావడమే కాకుండా వర్షాకాలంలో వరద నీరు గ్రామా లోకి చేరుతుందని చెప్పారు. మీరు రైల్వే లైను నిర్మించు కుంటే మాకు రైతులకు ఎలాంటి అభ్యంతరము లేదు కాని రైతులకు అన్యాయం జరుగుకుండా చూడాలని చెప్పారు. అలాగే చేయ్యకుండా ఇరిగేషన్ శాఖ అదికారులతో కుమ్మకై ముందుకు సాగితే రైతుల పక్షాన పొరాటము చేయ్యడానికి తాను మా తెలుగు దేశం పార్టి సిద్దంగా ఉన్నామని హెచ్చరించారు.

నల్లమలలో..
మృత్యుఘోష..!

: వెలుగోడు రేంజ్‌లో రెండు దుప్పులు ప్రమాదంలో మృతి
: శ్రీశైలం శిఖరం దగ్గర రోడ్డు దాటుతూ చిరుత పిల్ల మృతి
: వాహనదారులు అతివేగంగా పోవడంతో వన్యప్రానులు పెనుముప్పు

దేశంలోనే నల్లమల అటవీ ప్రాంతం ఎంతో ప్రసిద్ధి గాంచింది. పెద్దపులుల అభయారణ్యం పరిధిలోని నాగార్జునసాగర్, శ్రీశైలం టైగర్ రిజర్వులో నల్లమలలోని అటవీ ప్రాంతంలో రోడ్డు ప్రమాదాలలో వన్యప్రానులు మృత్యు ఘోష పడుతునే ఉన్నాయి. రెండు డివిజన్‌ల సరిహద్దుల పరిధిలో ఈ సంఘటన కొన సాగుతునే ఉంది. జ్యోతిర్లింగాలలో ఒకటైన శ్రీ మల్లికార్జునస్వామి ఆశీస్సుల కోసం భక్తాదులు దేశంలో నలుమూలాల నుంచి శ్రీశైలం పుణ్యక్షేత్రానికి తరుచుగా వస్తునే ఉంటారు. వన్యప్రానులు రాత్రివేళ సమయంలో అధికంగా రోడ్డు దాడుతూ వెళ్తుంటాయి. అటవీశాఖ అధికారులు ఎన్ని నిబందనలు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని అటవీశాక అధికారులు సూచించిన బోర్డులపై అవగాహన లేని వాహనదారులు వన్యప్రానులతో మృత్యుఘోష కనిపిస్తునే ఉంది.

2లో

భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయండి - ఎమ్మెల్యే

బనగానపల్లె, నవంబం11, ప్రభాతవార్త:
బనగానపల్లె మండలం యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానం నందు ఈనెల 14వ తేది నుంచి డిసెంబర్ నెల 12వ తేది వరకు కార్తీకమహోత్సవాలు నిర్వహించబడును. కార్తీకమాసంలో వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్ల పై బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆలయ అధికారులు, అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆలయానికి చేరుకోగానే ఆలయ చైర్మన్ తోట బుచ్చిరెడ్డి, ఆలయ ఈవో బి. చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ ఈనెల 14వ తేదిన యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి దేవస్థానంలో కార్తీకమాస మహోత్సవాలు ప్రారంభమై డిసెంబర్ నెల 12వ తేది వరకు కార్తీకమాస మహోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఈనెల 20వ తేదిన కార్తీకమాసం మొదటి సోమవారం రోజున

మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకములతో కార్యక్రమం మొదలై 26వ తేదిన కార్తీక పౌర్ణమి సందర్భంగా లక్షదీపోత్సవం కార్యక్రమం దేవస్థానం ప్రాంగణంలో నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. 27వ తేదిన రెండవ కార్తీక సోమవారం, డిసెంబర్ నెల 4వ తేదిన మూడవ కార్తీక సోమవారం, డిసెంబర్ నెల 11వ తేదిన నాల్గవ కార్తీక సోమవారమని తెలిపారు. 26వ తేదిన కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆకాశ మహా దీపోత్సవం నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. కార్తీకమాసం సందర్భంగా అన్ని శాఖల అధికారులు యాగంటికి వచ్చి భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ముఖ్యంగా యాగంటి దేవస్థానానికి చేరుకోవడానికి వచ్చే భక్తులకు ఆర్టీసీ బస్సు సౌకర్యం అలాగే విద్యుత్, హెల్త్ శాఖలు, మంచినీటి సమస్య రాకుండా అధికారులు ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేసుకోవాలని తెలిపారు. అనంతరం యాగంటిలో జరుగుతున్న కోట్లాది రూపాయల అభివృద్ధి పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పాలక మండలి చైర్మన్ తోట బుచ్చిరెడ్డి, ఆలయ కార్యనిర్వహణాధికారి బి. చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపిడివో శివరామయ్య, పాలక మండలి సభ్యులు హనుమానయ్య, యామ చిన్నప్పల్లారెడ్డి, మల్లేశ్వరరెడ్డి, శివవరం నాగేశ్వరరావు, మనోహర్‌రెడ్డి, ఆర్యవైశ్య సంఘం అన్నదాన సత్రం సభ్యులు గాధంశెట్టి వేణుగోపాల్, గుండా రవికుమార్, విద్యుత్ ఏఈ శ్రీనివాసులు, ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీనివాసులు, బనగానపల్లె సర్కిల్ ఇన్‌స్పెక్టర్ తిమ్మారెడ్డి, ఎస్ఐ రామిరెడ్డి, వైద్య సిబ్బంది సయ్యద్ హసన్‌బేగ్ తదితరులు పాల్గొన్నారు.

దీపావళి షాపుల పేరుతో.. దొపిడి..!

: అక్రమ వసూళ్లు చేసిన అసోసియేషన్ నాయకులు
: తమకు న్యాయం జరగలేదంటే ఆత్మహత్య చేసుకుంటామంటున్న బాధితులు
: గత ఏడాది లాగా అక్రమాలు జరగకుండా చెక్ పెట్టిన కలెక్టర్

కర్నూలు, నవంబర్ 11, ప్రభాతవార్త :
గతంలో పనిచేసిన అధికారులలాగా ఒత్తిళ్లకు తలొగ్గకుండా నిబంధనలు కచ్చితంగా అమలు చేస్తానని జిల్లా కలెక్టర్ తేల్చి చెప్పడంతో అసోసియేషన్ అక్రమాలకు అడ్డుకట్ట పడింది. కర్నూలు జిల్లా కేంద్రంలో బాణసంచా ఏర్పాటుకు సంబంధించి అసోసియేషన్ ఉంది. అసోసియేషన్ నాయకుడుగా కృష్ణారెడ్డి వ్యవహరిస్తున్నారు. ఆయనకు మరికొందరు రాజకీయ నాయకులు తోడుగా ఉన్నట్లు తెలుస్తోంది. దుకాణాల ఏర్పాటుకు రూ. 34 వేలు వసూలు చేశారు. అందులో కూడా కొన్ని లెక్కలు తేలని విషయాలు ఉన్నట్లు సమాచారం. ఇది ఇలా ఉండగా ఎన్నో ఏళ్లుగా వ్యాపారం చేస్తున్న కృష్ణారెడ్డికి ఇతర నాయకులకు దుకాణాల ఏర్పాటు విషయంలో ఉన్న నిబంధనలు పూర్తిగా తెలుసు. అందులో ప్రధానంగా ఎస్టీ బీసీ కళాశాల మైదానంలో కేవలం 100 దుకాణాలు మాత్రమే ఏర్పాటు చేయాలనే విషయం స్పష్టంగా తెలుసు. అయితే గతంలో కర్నూలు జిల్లాలో పనిచేసిన ఓ పెద్దాఫీసర్ కర్నూలు నగర రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు తలొగ్గి దుకాణాల ఏర్పాటు విషయంలో నిబంధనలు గాలి వదిలేశారు. అప్పుడు 100 దుకాణాలు ఏర్పాటు చేయాల్సిన చోట 120 కి పైగా దుకాణాలు ఏర్పాటు చేశారు. అక్రమంగా ఏర్పాటు చేసిన 20కి పైగా ఉన్న దుకాణాల నుంచి లక్షల రూపాయలు దండుకున్నారు.

• వివరాలు 2లో

దీపావళి బాణసంచా దుకాణాల ఏర్పాటు విషయంలో అసోసియేషన్ నాయకులు చేసిన అక్రమాల కారణంగా ఏడు కుటుంబాల వారు ఆత్మహత్య చేసుకుంటామంటూ ఆందోళన చేశారు. నాయకుల నిర్ణయం కారణంగా వారికి అయిన ఖర్చు వారికి చెల్లించి న్యాయం చేయాల్సిన అవసరం ఉంది. అసోసియేషన్ నాయకులు గత ఏడాదిలాగా నిభంధనలు పక్కన పెట్టి వ్యవహారం నడిపించాలని ప్రయత్నం చేశారు.

దివ్య వెలుగుల రంగేళి..దీపావళి..!

(తరువాయి)

నరక చతుర్ధశి..దీపావళి:
దీపావళి పండుగను ఎందుకు జరుపుకుంటానడానికి అనేక కథలు ప్రచారంలో ఉన్నాయి..అందులో ప్రధానమైనవి.. 'నరకవధ...'బలి చక్రవర్తి రాజ్యదానం'.. శ్రీరాముడు రావణ సంహారానంతరం అయోధ్యకు తిరిగి వచ్చి భరతునితో సమావేశమవటం వీటిని పురస్కరించుకుని పండుగ ప్రాధాన్యత సంతరించుకుంది...కాగా విక్రమార్క చక్రవర్తి కథ తప్ప మరి ఏది వ్రత గ్రంధములలోనూ, ధర్మశాస్త్ర గ్రంధాలలోను కనిపించదు..ధర్మసింధు వంటి అన్ని గ్రంధంలలోను బలి చక్రవర్తి కథ మాత్రమే వివింపబడింది..నేడు దీపావళి అనగానే మనకు గుర్తువచ్చే బాణాసంచా కాల్పులకు ఆచారమైన నరకాసుర వధ అభిప్రాయం.. ఇందులో జ్యోతిష్యాశాస్త్ర సంబందమగు రహస్యం ఇమిడి ఉన్నదని కొందరి అభిప్రాయం.. ఏదైతేనేమి ఓ మంచి సందేశాన్ని ఇచ్చే, మన సంప్రదాయానికి అద్దం పట్టే పండుగ దీపావళి..

నరకాసురవధ..నరకచతుర్ధి:
దీనికి ఓ పూరాణ గాధ ఉంది..ఇది కాస్తా పురాణాల ప్రకారం చూస్తే..విష్ణు ద్వేషి అయిన హిరణ్యాక్షుడనే రాక్షసుడు భూదేవిని అపహరించి సముద్రంలో దాక్కున్నాడు..విష్ణుమూర్తి వరాహ అవతారం ధరించి సముద్రమున ప్రవేశించి ఆ రాక్షసుడిని చంపి, భూమిని మరల పైకి తీసుకువస్తాడు..ఆ సమయంలో వరాహ అవతారములో నున్న విష్ణువు వలన భూదేవి గర్భం దాల్చుతుంది..విష్ణువు తాను త్రేతాయుగమున రామావతారమున రావణ సంహారం చేసిన పిమ్మట నీవు శిశువును ప్రసవింపగలవని భూదేవికి వివరిస్తాడు.. త్రేతాయుగమున జనక మహారాజుకు సీతాదేవి భూమి నుండి దొరికినప్పుడు, భూదేవి జనకుని వద్ద తనకొక ఉపకారం చేయవలెనని ప్రమాణం చేయించుకుంటుంది..ఆ ఇచ్చిన మాట ప్రకారం జనకుడు రావణ వధానంతరం జన్మించిన భూదేవి కుమారుని పెంచి, నరకుడని పేరు పెట్టి విద్యా బుద్ధులు నేర్పిస్తాడు..నరకుడికి పదహారు ఏళ్లు వచ్చి నప్పుడు భూదేవి అతనిని గంగాతీరంకు తీసుకెళ్లి అక్కడ అతని జన్మ వృత్తాంతాన్ని వివరిస్తుంది.. విష్ణుమూర్తి ప్రత్యక్షమై శక్తి ఆయుధాన్ని, దివ్య రథమును అనుగ్రహించి కామరూప దేశంను పాలించుకోమని చెపుతారు..దీంతో నరకుడు ఆ ప్రాంతాన్ని చాలా ఏళ్లుగా పరిపాలిస్తాడు.. ఇక ద్వాపర యుగంలో నరకుడికి బాణుడు అనే రాక్షసుడితో స్నేహం ఏర్పడి ఆ ప్రభావంతో లోకానికి హాని కలిగించేవాడిగా తయారవుతాడు.. ఎన్నో దుష్కార్యాలకు పాల్పడుతాడు. అంతేకాక ఒకసారి వశిష్ట మహర్షిని కామాఖ్యాదేవి ఆలయానికి వెళ్లకుండ ఆలయ తలుపులు మూయిస్తాడు..దీంతో కోపగించిన వశిష్ట మహర్షి నీవు గర్వంతో మితిమీరి పోతున్నావు..నీ జన్మదాత చేతనే మరణిస్తావని శపిస్తాడు.. దీంతో ఆ శాపానికి భయపడి నరకుడు బ్రహ్మను గూర్చి తపస్సు చేసి దేవతలు, రాక్షసుల నుండి ఏలాంటి మరణం లేకుండా వరం పొందుతాడు..ఈ వర గర్వంతో తన కుమారులతో పాటు సేనానులతో కలసి ఇంద్రాది దేతలను జయిస్తాడు..రుషులను బాధించడంతో పాటు పదహారువేల రాజ్య కన్యలను చెరపట్టుతాడు.. ఇక నరకుడి బాధలు భరించలేక ఇంద్రాది దేవతలు ద్వాపర యుగమున విష్ణుమూర్తి అవతారంలో ఉన్న శ్రీ కృష్ణుడిని ప్రార్థించి రక్షించాలని కోరుతారు..దీంతో నరకుడిపై యుద్ధం చేసేందుకు శ్రీ కృష్ణుడు కామరూప దేశానికి వెళ్తాడు..శ్రీ కృష్ణుడితో పాటు సత్యభామాదేవి కూడా రణ రంగానికి వస్తుంది..ఇక ఇరువురి మధ్య ఘోర యుద్ధం జరుగుతుంది..నరకుడి ఆయుధ భ్రమకు శ్రీ కృష్ణుడు కాస్తా మూర్చపోతాడు..దీంతో ఆగ్రహించిన సత్యభామా నరకుడిని సంహరిస్తుంది..ఆశ్వయుజ కృష్ణ చతుర్ధశి నాటి రాత్రి రెండు జాములకు నరకాసుర సంహారం జరగడంతో, నరకుని పీడ వదిలిందని ఆనంద పరవశులైన భూలోక వాసులు ఆ మిగిలిన రాత్రి భాగంలో, మరుసటి దినమున దీపాలు అమర్చి పండుగగా జరుపుకున్నారు..ఆ రెండు రోజులు నరక చతుర్ధశి, దీపావళి అమావాస్యలుగా ప్రసిద్ధి పొందాయి.. ఈ రెండు రోజులు ప్రజలు ప్రతియేటా పండుగ చేసుకుంటున్నారు..

లక్ష్మిపూజ విశిష్టత:
మహిళామణులంతా ఆశ్వీయుజ బహుళ చతుర్ధశి నుండి కార్తీక మాసమంతా సంధ్యా సమయంలో దీపాలను వెలిస్తారు.. చివరకు ఈ దీపాలను ముత్తయిదువులు కార్తీక పౌర్ణమికి సముద్ర స్నానం చేసి జీవనదులలో వదులుతారు. ఇవి సౌభాగ్యానికి, సౌశీల్యానికి, సౌజన్యానికి ప్రతీకలుగా భావిస్తారు.. పైగా ఈ దీపావళి శరదృతువులో రావడం ఓ విశేషం. ఈ రుతువులో వాతావరణం చాలా చల్లగా ఆహ్లాదకారంగా ఉండడంతో పాటు మంచు కురుస్తూ ఉంటుంది.. అందుకే దీపాల పండుగ అయిన దీపావళి రోజున మహాలక్ష్మి పూజను జరుపుకోవాడానికి ఓ విశిష్టత ఉంది..పూర్వం దుర్వాస మహర్షి ఒక సారి దేవేంద్రుని ఆతిథ్యానికి సంతసించి ఒక మహిమాన్వితమైన హారాన్ని ప్రసాదించాడు..ఇంద్రుడు దానిని తిరస్కార భావంతో తన వద్దనున్న ఐరావతం అనే ఏనుగు మెడలో వేస్తాడు..అయితే అది ఈ హారాన్ని కాలుతో తొక్కెస్తుంది..అది చూచిన దుర్వాస మహర్షి ఆగ్రహించి దేవేంద్రుని శపిస్తాడు..ఈ కారణంగా దేవేంద్రుడు రాజ్యంను కోల్పోతాడు, వెంటనే శ్రీహరిని ప్రార్థిస్తాడు. ఈయన పరిస్థితిని గమనించిన శ్రీ మహావిష్ణువు దేవేంద్రుని ఒక జ్యోతి వెలిగించి దానిని శ్రీ మహాలక్ష్మి స్వరూపంగా తలచి పూజించమని సూచిస్తాడు..దానిని పాటించిన దేవేంద్రుడు లక్ష్మిదేవి అనుగ్రహంతో తిరిగి త్రిలోకాధిపత్యాన్ని సర్వ సంపదలు పొందాడని పురాణాలు చెబుతున్నాయి..శ్రీహరి చెంతనే ఉన్న లక్ష్మిదేవిని ఇంద్రుడు చూసి తల్లీ..నీవు కేవలం శ్రీహరి చెంతనే ఉండటం న్యాయమా నీభక్తులను కరుణించవా అని కోరడంతో లక్ష్మిదేవిని త్రికరణశుద్ధిగా ఆరాధించే భక్తులకు వారివారి అభీష్టాల మేరకు విజయాన్ని కోరే వారికి విజయలక్ష్మిగా, విద్యార్థులు ఆరాధిస్తే విద్యాలక్ష్మిగా, ఐశ్వర్యాన్ని కోరి ఆరాధించేవారికి ధనలక్ష్మిగా, వారి సమస్త కోరికలు నెరవేర్చే వరలక్ష్మిగా ప్రసన్నమవుతానని చెప్పడం జరిగింది..అందుచేత దీపావళి రోజున మహాలక్ష్మిని పూజించే వారికి సర్వసంపదలు చేకూరుతాయని విశ్వాసం..

దీపావళి షాపుల పేరుతో దోపిడి

(తరువాయి) ఆ మొత్తాన్ని నాయకులు పంచుకున్నారన్న వాదన ఉంది. అదేవిధంగా గతంలో పనిచేసిన పెద్దాఫీసర్ లాగా ప్రస్తుత అధికారులు కూడా లొంగుతారనే ఉద్దేశంతో 100 దుకాణాలకు మించి డబ్బు వసూలు చేశారు. 100 దుకాణాలకు మించి అక్రమంగా మరో తొమ్మిది దుకాణాల ఏర్పాటుకు డబ్బు వసూలు చేశారు. అయితే ప్రస్తుతం ఉన్న జిల్లా కలెక్టర్ డాక్టర్.గుమ్మళ్ల.సృజన నాయకుల ఒత్తిళ్లకు వెనకడుగు వేయలేదు. నిబంధనల ప్రకారమే జరగాలి. ప్రజలకు సాధారణ ధరలకే బానసంచా అందాలని తేల్చి చెప్పారు. దీంతో 100 షాపులు మాత్రమే ఏర్పాటు చేశారు. అదనంగా ఉన్న 9 షాపుల వాళ్ళు నాయకుల కారణంగా మోసపోయారు. అక్కడి నిబంధనలు తెలిసి కూడా అదనంగా కట్టించుకోవడం నాయకుల తప్పిదం. నాయకులు ఇచ్చిన హామీలను నమ్మి సదరు వ్యాపారులు లైసెన్సుల రెన్యువల్, జీఎస్టీ, నాయకులకు ఇచ్చే మొత్తం, బాణసంచా స్టాకు, ట్రాన్స్పోర్ట్, లేబర్ ఖర్చు కలిపి సుమారు రూ.నాలుగు నుంచి రూ.5 లక్షలు ఖర్చు చేశారు. చిన్న వ్యాపారులు అంత మొత్తంలో పెట్టుబడి పెట్టేందుకు నానా పాట్లు పడ్డారు. చివరకు వారి ఖర్చులు కాదు కదా వ్యాపారం కూడా లేకపోవడంతో లబోదిబోమంటున్నారు. కాగా ప్రస్తుతం ఏర్పాటు చేసిన దుకాణాలలో అసోసియేషన్ నాయకుడు కృష్ణారెడ్డికి రెండు షాపులు ఉన్నాయి. అదేవిధంగా ఆయనతో పాటు ఉన్న రాజకీయ నాయకులకు 18 దుకాణాలు ఉన్నట్లు సమాచారం. మొత్తానికి సదరు నాయకుల చేతిలో 20 దుకాణాలు ఉన్నట్లు సమాచారం. అందులో కొన్నింటికి సరైన పత్రాలు కూడా లేవని ఆరోపణలు ఉన్నాయి. ఏది ఏమైనా నాయకులకు సంబంధించిన దుకాణాల నుంచి బాధితులకు షాపులు కేటాయించాల్సి ఉంది. అయితే శనివారం రాత్రి వరకు వారికి షాపులు కేటాయించకుండా ఇంకా పర్మిషన్ తీసుకొస్తాం... మా నాయకుడు అధికారులతో మాట్లాడుతున్నాడు... అధికారులను ఒప్పిస్తాం... అధికారులపై ఒత్తిడి తేస్తాం.. షాపులకు అనుమతి తీసుకొస్తాం... అంటూ మభ్యపెట్టారు. రాత్రి 7 గంటల సమయంలో బాధితులు కృష్ణారెడ్డికి చెందిన దుకాణం ముందు ఆందోళన చేశారు. అప్పుడు అధికారులు దారికి వచ్చారని... సి క్యాంపు టీటీడీ కల్యాణ మండపంలో దుకాణాలు ఏర్పాటు చేసుకోండి.. అంటూ నచ్చజెప్పారు. కానీ వారికి ఎలాంటి న్యాయం జరగలేదు. ఈ సంవత్సరం దీపావళి దుకాణాల ఏర్పాటు విషయంలో అక్రమాలకు చెక్ పడింది. అధికారులు కచ్చితంగా వ్యవహరించడంపై స్థానికులతో పాటు కొందరు దీపావళి బాణసంచా అమ్మకం వ్యాపారులు ప్రశంసలు కురిపిస్తున్నారు. గత ఏడాది బహిరంగంగా అక్రమాలు జరిగినా అడ్డుకోలేకపోయారని... ప్రస్తుతం ఉన్న అధికారులు కచ్చితంగా వ్యవహరించారని చెబుతున్నారు. అధికారుల నిర్ణయంతో ప్రభుత్వ పనితీరుకుపై ప్రశంసలు వచ్చాయి. దుకాణాల ఏర్పాటు విషయంలో అక్రమాలకు పాల్పడిన నాయకులపై చర్యలు తీసుకొని ఇలాంటి అక్రమాలు మళ్లీమళ్లీ జరగకుండా కట్టడి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

నల్లమలలో రోడ్డు ప్రమాదాలతో వన్యప్రానుల మృత్యుఘోష..!

(తరువాయి) జ్యోతిర్లింగాలలో ఒకటైన శ్రీ మల్లికార్జునస్వామి ఆశీస్సుల కోసం భక్తాదులు దేశంలో నలుమూలాల నుంచి శ్రీశైలం పుణ్యక్షేత్రానికి తరుచుగా వస్తునే ఉంటారు. వన్యప్రానులు రాత్రివేళ సమయంలో అధికంగా రోడ్డు దాడుతూ వెళ్తూంటాయి. అటవీశాఖ అధికారులు ఎన్ని నిబందనలు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని అటవీశాక అధికారులు సూచించిన బోర్డులపై అవగాహాన లేని వాహనదారులు వన్యప్రానులతో మృత్యుఘోష కనిపిస్తునే ఉంది. వరుసగా రెండు రోజులలో మూడు వన్యప్రానులు మృతి చెందిన సంఘటన రెండు డివిజన్‌లలో చోటు చేసుకుంది. నాగార్జునసాగర్, టైజర్ రిజర్వు పరిధిలోని మార్కాపురం డివిజన్ పరిధిలోని రోడ్డు ప్రమాదాలలో అనుకొని సంఘటనలతో వన్యప్రానులు మృత్యువాత పడుతునే ఉన్నాయి. గత శుక్రవారం రాత్రి సమయంలో ఓ చిరుత పులి పిల్ల శ్రీశైలం సమీపంలో డీ కొట్టి మృత్యువాత పడింది. ఆత్మకూరు వన్యప్రాని అటవీ డివిజన్ పరిధిలోని వెలుగోడు రేంజ్‌లోని నంద్యాల ఆత్మకూరు ప్రధాన జాతియ రహాదారిపై పక్కల రెండు దుప్పులు ప్రమాదంలో మృతి చెందిన్నట్లు అధికారులు గుర్తించారు. వన్యప్రానుల సంరక్షణ నల్లమల అటవీ ప్రాంతంలో గాలిలో దీపంల మారిందని వన్యప్రాణి ప్రేమికులు వాపోతున్నారు. ప్రస్తుతం అటవీ డివిజన్‌లో ఒకవైపు నాటు తుపాకులతో వన్యప్రానులను వేటాడుడు మరో వైపు రోడ్డు ప్రమాదాలలో అత్యదికంగా వన్యప్రానులు మృతి చెందుతునే ఉన్నాయి. అటవీశాఖ అధికారులు ప్రత్యేక టీమ్‌ను ఏర్పాటు చేసి రాత్రివేళ సమయంలో దోర్నాల నుంచి శ్రీశైలం వరకు వాహనదారులకు అవగాహాన కల్పించే విదంగా మొబైల్ అటవీశాఖ వాహానంను ఏర్పాటు చేసుకుంటే వన్యప్రానులను సంరక్షణ చేసుకోవచ్చని వన్యప్రాని ప్రేమికులు వాపోతున్నారు. డివిజన్‌లో తరుచుగా ఏదో ఒక సంఘటనలో వన్యప్రానులు మృత్యుఘోష పడుతున్నాయి. కర్నూలు అమరావతి జాతీయ రహాదారిపై అత్యదిక ప్రమాదాలతో వాహనదారుల నుంచి ఎన్నో వన్యప్రానులు మృతి చెందిన సంఘటనలు ఉన్నాయి. దోర్నాల నుంచి శ్రీశైలం వెళ్లే రహాదారిలో కూడా వన్యప్రానుల సంరక్షణకు పెనుముప్పుగా మారిందని చెప్పవచ్చు. ప్రస్తుతం నల్లమల అటవీ ప్రాంతంలో వన్యప్రానులపై గుర్తు తెలియని వాహనాలు డీ కొట్టడంతో అక్కడిక్కడే మృతి చెందుతున్నాయి. అటవీశాఖ అధికారుల నిబందనల మేరకు పెద్ద పులులు అభయారణ్యంలో చిరుత పులులు, పెద్ద పులులు ఇతర వన వ్యప్రానులు రోడ్డు ప్రమాదాలలో మృతి చెందిన సంఘటనలు అందరిని కలచి వేస్తున్నాయి. గత కొన్ని సంవత్సరాల క్రితం ఎన్ఎస్‌టిఆర్ పరిధిలోని మహనంది అటవీ ప్రాంతంలో రైలు మార్గంలో ఎన్నో వన్యప్రానులు మృతి చెందిన గణంకాలు అటవీశాఖ అధికారులకు తెలసిన విషయమే. ముఖ్యంగా జాతియ రహదారి కావడంతో వాహనాల రద్దీ అధికంగా ఉండడంతో వరుసగా మూడు రోజులు సెలవులు రావడం మరో వైపు కార్తీక మాసం ప్రారంబోత్సం కాబోతున్న నేపథ్యంలో ఇంకా రోడ్డు ప్రమాదాలలో ఎన్ని వన్యప్రానులు గుర్తు తెలియని వాహనాలతో మృత్యువాత పడుతాయో వేచిచూడాల్సి ఉంటుంది. పర్యావరణం వన్యప్రాని సంరక్షణ చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందంటూ పర్యావరణ ప్రేమికులు అటవీశాఖ అధికారులకు వన్యప్రాణుల సంరక్షణపై జాగ్రత్తలు తీసుకోవడంలో ముందుండాలని తెలియజేస్తున్నారు.

చలో విజయవాడ వాల్‌పోస్టర్లు విడుదల

ఆలూరు,నవంబరు 11,ప్రభాతవార్త

ఈ నెల 15న జరిగే ప్రజారక్షణ భేరి చలో విజయవాడ వాల్‌పోస్టర్లను శనివారం ఆలూరులోని బజారి హమాలీ కూలీలతో కలిసి నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా సిపిఎం సీనియర్ నాయకులు కెపి నారాయణస్వామి మాట్లాడుతూ రాష్ట్రానికి ఇవ్వాల్సిన ప్రత్యేక హోదా,కడప స్టీల్ ప్లాంట్,వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ,పోలవరం నిర్వాసితులకు నష్ట పరిహారం ఇవ్వకుండ ద్రోహం చేసిన కేంద్రంలోని బిజెపిని గద్దె దింపాలన్నారు. అలాగే బిజెపికి మద్దతునిస్తున్న వైసిపి,టిడిపి, జనసేన పార్టీలకు రాష్ట్ర ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. సిపిఎం పార్టీ చేపట్టిన ప్రజారక్షణ భేరి కార్యక్రమాన్ని మూడు దఫాలుగా బస్సు యాత్రను ప్రారంభించి ప్రజలను చైతన్య పరుస్తూ ప్రజల సమస్యలను తెలుసుకుంటూ సమస్యల పరిష్కారం కోసం పోరాటానికి సిద్ధం కావాలన్నారు. సిపిఎం చేపట్టిన ప్రజారక్షణ భేరి మహాప్రదర్శన,బహిరంగ సభను జయప్రదం చేయాలన్నారు. బహిరంగ సభలో 30రకాల ప్రణాళికలతో కూడిన డిమాండ్స్‌ను ప్రవేశపెట్టబోతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు నాగరాజు,మైనా,గోవర్ధన్,కార్మికులు పాల్గొన్నారు.

పట్టాభూమిలో దౌర్జన్యం చలాయిస్తున్న అధికారులు

: ఆత్మహత్యయత్నానికి పాల్పడిన భాదితుడు

పత్తికొండ,నవంబరు 11,ప్రభాతవార్త

ప్రజలకు న్యాయం చేయాల్సిన అధికారులే అన్యాయానికి పాల్పడితే ప్రజలు తమ గోడు ఎవరికి చెప్పుకోవాలి. ఇలాంటి సంఘటన పత్తికొండ నియోజకవర్గం తుగ్గలి మండలం జొన్నగిరి గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే జొన్నగిరి గ్రామంలో పట్టాభూమి కలిగి ఉన్న శ్రీనివాసులు(వికలాంగుడు) అనే వ్యక్తి స్థలాన్ని జొన్నగిరి పంచాయతీ సెక్రటరీ,పోలీస్ అధికారులు దౌర్జన్యంగా శ్రీనివాసులు స్థలంలో కాలువ తవ్వించడం జరిగింది. భాదిత శ్రీనివాసులు పట్టాస్థలంలో కాలువ ఎలా తవ్వుతారు అని అడ్డుకోగా స్థానిక ఎస్ఐ స్టేషన్‌కు పిలిపించి భయాందోళనకు గురిచేయడం జరిగిందని భాదితుడు తెలిపాడు. తనకు జరిగిన అన్యాయాన్ని జీర్ణించుకోలేక భాదితుడు శ్రీనివాసులు తన స్థలం వద్దనే క్రిమిసంహారక మందును సేవించి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. తక్షణమే కుటుంబ సభ్యులు పత్తికొండ ఆసుపత్రికి తరలించారు. స్థానిక వైద్యులు పరీక్షలు చేసి మెరుగైన చికిత్స కోసం కర్నూలు ఆసుపత్రికి రెఫర్ చేశారు. భాదిత కుటుంబ సభ్యులు ఉన్నతాధికారులు తమకు న్యాయం చేయాలని వేడుకుంటున్నారు.

సేవ చేయడానికి వచ్చా.. రాజకీయం చేయడానికి రాలే..!

మద్దికెర,నవంబరు 11,ప్రభాతవార్త : మండల కేంద్రమైన మద్దికెరలో జగనన్నకు తోడుగా విద్యార్థులకు అండగా ఉచిత ట్యూషన్ నిర్వహిస్తున్నానని మండల కేంద్రానికి రాజకీయం చేయడానికి రాలేదని..సేవ చేయడానికి వచ్చానని..పోచమిరెడ్డి మురళీధర్‌రెడ్డి అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ మండలంలో నేను చేస్తున్నటువంటి సేవలను కొందరు రాజకీయం చేస్తున్నారనుకుని ఆటంకాలు ఏర్పరచడం జరుగుతుంది కొన్ని నెలల నుండి ప్రణాళిక బద్ధంగా సేవా కార్యక్రమాలు ఏ విధంగా చేయాలనుకుని మండలంలోకి ప్రవేశించానని అయితే కొందరు గిట్టని వారు నా సేవా కార్యక్రమాలను రాజకీయం అనుకున్నారన్నారు. అది ఎంతవరకు సమంజసం కాదన్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు విద్య ఎంతో విలువైనదని గ్రహించి విద్యాభివృద్ధి కొరకు స్వచ్ఛంధ సేవా సంస్థ ద్వారా దీపావళి పండుగను పురస్కరించుకుని శనివారం విద్యార్థులకు బాణాసంచా కిట్లు,స్వీటు బాక్సులు అందచేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు,టీచర్లు,చంద్రమౌళి,నరేంద్ర,మోహన్ పాల్గొన్నారు.

అశేష జనవాహిని మధ్య హజరత్ షేకిబిరాద్దీన్ సాహెబ్ ఉరుసు

హొళగుంద,నవంబరు 11,ప్రభాతవార్త : మండల పరిధిలోని నెరణికి తాండ మజార గ్రామమైన కొత్తపేట గ్రామ కొండ దగ్గర ఉన్న హజరత్ షేకిబిరాద్దీన్ సాహెబ్ 356వ ఉరుసు ఉత్సవం శనివారం అశేష భక్తజనం మధ్యం అంగరంగ వైభవంగా జరిగినట్లు ముజావర్లు షాషావలి భాషా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హజరత్ షేకిబిరాద్దీన్ సాహెబ్ కొలిచేవారికి కొంగుబంగారంగా విరాజిల్లుతున్నారన్నారు. ఆరోగ్యం బాగులేని వాళ్లు సాహెబ్ వారి సన్నిధానానికి వస్తే ఆరోగ్యంగా ఉంటారన్నారు. అలాగే మనిషికి పట్టిన భూతాలు తొలగిపోతాయన్నారు. ఉరుసు సందర్భంగా విచ్చేసిన భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ ఉరుసు ఉత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి తమ మొక్కుబడులు తీర్చుకున్నారు.

విఓఏల సమస్యలు పరిష్కరిస్తూ వారికి అండగా ఉంటాం

– ఏపి వైఎస్సార్ కాంతి పథకం విఓఏల యూనియన్ వ్యవస్థాపకులు ప్రభుదాస్

ఆదోని రూరల్,నవంబరు 11,ప్రభాతవార్త : రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న విఓఏల అన్ని సమస్యలు పరిష్కరిస్తూ వారికి నిరంతరం అండగా ఉంటామని ఏపి వైఎస్సార్ కాంతి పథకం విఓఏల యూనియన్ వ్యవస్థాపకులు ప్రభుదాస్ అన్నారు. శనివారం స్థానిక వెలుగు కార్యాలయంలో జిల్లా విఓఏల యూనియన్ కమిటీ సమావేశం జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శి రవికుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏపి వైఎస్సార్ కాంతి పథకం విఓఏల యూనియన్ వ్యవస్థాపకులు ప్రభుదాస్,జిల్లా అధ్యక్షులు బసవరాజులు మాట్లాడుతూ విఓఏలకు ఉద్యోగ భద్రత కల్పించేందుకు హెచ్ఆర్ పాలసీ వర్తింపు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని సీనియర్ విఓఏలు సిసిలుగా పదోన్నతి కల్పించాలని ప్రభుత్వానికి సిఫారసు చేశామన్నారు. వైసిపి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు విఓఏలకు ప్రతి నెలా గౌరవ వేతనం రావడం హర్షించదగ్గ విషయమన్నారు. వైసిపి పాలనలోనే విఓఏల వ్యవస్థ పటిష్టం చెందిందన్నారు. కొన్ని చోట్ల సాంకేతిక లోపం ద్వారా విఓఏలకు గౌరవ వేతనం రాకపోవడం భాదాకరమని త్వరలోనే అందరికి గౌరవ వేతనం అందేలా చూసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శిగా అరెకల్ రవికుమార్,ఉపాధ్యక్షులుగా మిన్నల్లతో పాటు కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా కోశాధికారి పద్మావతి, కడప జిల్లా కార్యదర్శి నాగరాజు,కర్నూలు జిల్లా గౌరవ సలహాదారు రామలింగప్ప,ఆయా మండలాల అధ్యక్ష,కార్యదర్శులు లోకనాథ్‌రెడ్డి,విజయభాస్కర్,బాలస్వామి,తిక్కన్న,వరలక్ష్మి,మౌలాలి,విఓఏలు తదితరులు పాల్గొన్నారు.

17 నుండి రాష్ట్ర మహిళా సమాఖ్య రాష్ట్ర మహాసభలు

బనగానపల్లె,నవంబం11,ప్రభాతవార్త: నంద్యాల పట్టణంలో ఈనెల 17 నుండి మూడు రోజులపాటు జరగనున్న ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆం ధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి దుర్గా భవానీ తెలిపారు.బనగానపల్లె పట్టణంలోని స్థానిక ఏఐటీయుసీ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ ఈ మహాసభలకు సీపీఐ పార్టీ రాష్ట్ర సమితి సభ్యుడు కె.రామాంజనేయులు, నంద్యాల జిల్లా సీపీఐ పార్టీ కార్యదర్శి రంగనాయుడు తదితరులు పాల్గొంటారన్నారు.రాష్ట్రంలో మహిళలకు అన్యాయం జరగకుండా ఉండాలంటే 33శాతం రిజర్వేషన్ కల్పించినప్పుడు మహిళా సాధికారత సాధించినట్లవుతుందని తద్వారా దేశం అభివృద్ధి చెందుతుందని,రూ.500లకు గ్యాస్ సిలిండర్ ఇవ్వాలని,పెట్రోల్,డీజిల్ ధరల తగ్గించాలని,నిత్యవసర వస్తువుల ధరల తగ్గించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశానికి సంబంధించిన గోడపత్రికలను కూడా విడుదల చేశారు. సీపీఐ పార్టీ నేతలు సుబ్బారెడ్డి,ఏఐటీయుసీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ బాల కృష్ణ, ప్రజా నాట్యమండలి నంద్యాల జిల్లా కార్యదర్శి శివయ్య,సీపీఐ సీనియర్ నేత సంజీవుడు,కలింగిరి రాముడు,కుళాయి స్వామి,సుబ్బయ్య,ఇమామ్ ఉసేన్,రామసుబ్బమ్మ,రామేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

చాగలమర్రి,నవంబం11,ప్రభాతవార్త: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి ప్రజలు మళ్లీ పట్టం కట్టాలని ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని,ఆళ్లగడ్డలో ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డిని ఆశీర్వదించాలని మేజర్ గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ మహమ్మద్ సోహెల్ కోరారు.శనివారం 2వ సచివాలయం పరిధిలో ఇంటింటికి వెళ్లి ఆంధ్రప్రదేశ్‌కు వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు.వైసీపీ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేశారు.నేడు రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను ఎంతమేరకు నెరవేర్చారో వివరించారు.సంక్షేమ పథకాల హామీల అమలులో పలు రాజకీయ పార్టీల మధ్య ఉన్న వ్యత్యాస బేధాలను ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రచార కార్యదర్శి పెయింటర్ రఫి,సచివాలయ గృహసారథులు,వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

కూలిన మట్టిమిద్దె..తప్పిన ప్రాణాపాయం..

మద్దికెర,నవంబరు 11,ప్రభాతవార్త మండల పరిధిలోని పెరవలి గ్రామంలో ఈ వారం కురిసిన తేలికపాటి జల్లులకు బంగారు ఇమామ్ సాహెబ్ కుమారుడు హుస్సేన్ సాహెబ్ మట్టి మిద్దె శనివారం కృంగి(కూలి)పోవడం జరిగింది. ముందుగా మట్టి పడుతున్న విషయాన్ని గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన బయటకు రావడంతో ప్రాణాపాయం తప్పిందని కుటుంబ సభ్యులు తెలిపారు. ప్రభుత్వం తక్షణ సహాయం మంజూరు చేసి భాదిత కుటుంబాన్ని ఆదుకోవాలని మండల తెదేపా నాయకులు పెరవలి రామాంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

బనగానపల్లెలో హిందుధర్మ సమ్మేళన సభ

బనగానపల్లె,నవంబం11,ప్రభాతవార్త: బనగానపల్లె పట్టణంలో శనివారం హిందు ధర్మ సమ్మేళన సభను సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఉదయం 10గంటలకు శ్రీ ఆంజనేయస్వామి ఆలయం వద్ద నుండి శోభయాత్రను పట్టణంలోని ప్రధాన వీధుల గుండా నిర్వహించారు.సుమారు 500 మంది హిందు ధర్మసంఘానికి చెందిన సభ్యులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో స్వామిజీలు,ఇటిక్యాల గీతా మందిరం శ్రీ జయ సేవానందగిరి స్వామి,బనగానపల్లె పట్టణంలోని రవ్వలకొండ పై గల ఆనందాశ్రమ పీఠాధిపతులు శ్రీ జ్ఞానేశ్వరనందా,శ్రీ జ్ఞానేశ్వరిమాత,జీఆర్ఎస్ఎస్ విభాగ ప్రచారక్ సురేంద్ర,రాయలసీమ ధర్మప్రచారక్ ఈశ్వర్‌రెడ్డి,నంద్యాల జిల్లా కన్వీనర్ న్యాయవాది మాధవరెడ్డి,నాగమోహన్‌రెడ్డి,జిల్లా కన్వీనర్,సహ కన్వీనర్ దాసరి శ్రీనివాసులు,జిల్లా ధర్మప్రచారక్ శివరామిరెడ్డి,డివిజన్ కన్వీనర్ శంకరయ్య,బనగానపల్లె మండల కన్వీనర్ మల్లారెడ్డి,సహ కన్వీనర్ న్యాయవాది టి.జగన్నాథరెడ్డి,విశ్వనాథరెడ్డి,ఉపాధ్యాయుడు జి.ఓబుళరెడ్డి తదితరులు పాల్గొన్నారు.పట్టణంలోని బి.వి.సుబ్బారెడ్డి ఫంక్షన్‌హాల్ నందు సభను నిర్వహించి హిందు ధర్మప్రచారం గురించి వక్తలు ప్రసంగించారు.

అబుల్ కలాం అజాద్ సేవలు మరువలేనివి

వెలుగోడు,నవంబర్11, ప్రభాతవార్త: భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రిగా మౌలానా అబుల్ కలాం అజాద్ చేసిన సేవలు మరువలేనివని ఎం.ప

ఆర్డీటి ఆధ్వర్యంలో ముళ్లకంపలు తొలగింపు

దేవనకొండ,నవంబరు 11,ప్రభాతవార్త : మండల పరిధిలోని తెర్నేకల్ గ్రామంలో పత్తికొండ స్వచ్ఛంధ సేవా సంస్థ అయిన ఆర్డీటి ఏటియల్ రియనా ఆదేశాల మేరకు తెర్నేకల్ గ్రామంలోని ఆర్డీటి పొదుపు గ్రూపు మహిళలు స్వచ్ఛంధంగా ఎస్సి కాలనీ నుండి గంజల్లి గ్రామానికి,వ్యవసాయ పొలాలకు వెళ్లే దారికి,దళితుల స్మశానవాటికకు వెళ్లే దారులలో ఇరువైపులా దట్టంగా పెరిగిన ముళ్ల కంపలను సర్పంచ్ అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో శనివారం తొలగించారు. ఇదికాకుండ మహిళలు ప్రతి సోమ,మంగళవారాల్లో ఒక్కరోజు శ్రమదానంలాగా మన ఊరు మనమే బాగు చేసుకుందాం,పరిశుభ్రంగా పెట్టుకుందాం అనే విధంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్పంచ్ మొగతాల్ అరుణ్‌కుమార్ పాల్గొని వారితో కలిసి ముళ్లకంప చెట్లను తొలగించారు. ఆర్డీటి పొదుపు మహిళలు ఐక్యతతో స్వచ్ఛంధంగా గ్రామానికి సేవ చేయడాన్ని ప్రశంసిస్తూ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెర్నేకల్ ఆర్డీటి టీం లీడర్ నరసప్ప,పొదుపు మహిళలు పాల్గొన్నారు.

శ్రీమఠానికి వెండిచెంబు విరాళం

మంత్రాలయం,నవంబర్ 11,ప్రభాతవార్త: ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠానికి ఓ భక్తుడు వెండిచెంబును విరాళంగా అందిచినట్లు శ్రీమఠం మేనేజర్ ఎస్‌కె శ్రీనివాసరావు శనివారం విలేకరులకు తెలిపారు.వివరాల మేరకు కర్ణాటక రాష్ట్రం,గుల్బర్గా పట్టణానికి చెందిన రాఘవేంద్రపాండే అనే భక్తుడు సుమారు రూ.44,410 విలువగల 0.531 గ్రాముల వెండిచెంబును విరాళంగా ఇచ్చారన్నారు.వీరికి శ్రీమఠం మేనేజర్ శేషవస్త్రం,పరిమళ ప్రసాదం,ఫల,పుష్ప,మంత్రాక్షితలిచ్చి ఆశీర్వదించారు.

సైకో పాలనకు చరమగీతం పాడండి

తుగ్గలి,నవంబరు 11,ప్రభాతవార్త : రాష్ట్రంలో కొనసాగుతున్న సైకో జగన్ పాలనకు రాష్ట్ర ప్రజలు చరమగీతం పాడాలని టిడిపి మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు,ముక్కెళ్ల సర్పంచ్ సుజాత,సర్పంచ్ గౌరవ సలహాదారుడు రామచంద్రలు అన్నారు. శనివారం మండల పరిధిలోని ముక్కెళ్ల గ్రామంలో రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు పత్తికొండ ఇంచార్జ్ కెఈ శ్యాంబాబు ఆదేశాల మేరకు బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆ గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆ కుటుంబానికి కలిగే లబ్దిని వివరిస్తూ ముందుకు కదిలారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సిఎం జగన్ సైకోలా వ్యవహరిస్తున్నారన్నారు. రైతు ప్రభుత్వం అని చెప్పుకుంటూ వైసిపి ప్రభుత్వం రైతులను నిలువునా ముంచేసిందన్నారు. మండలంలో వర్షాభావ పరిస్థితుల వల్ల అన్నదాతలు వేసిన పంటలు చేతికి రాక ఆత్మహత్యలు శరణంగా మారాయన్నారు. వేల రూపాయలు పెట్టుబడులు పెట్టి వేసిన పంటల దిగుబడి రాక రైతన్నలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ ఇతర రాష్ట్రాలకు వలస వెళుతున్నప్పటికీ కనికరించని వైసిపి ప్రభుత్వం కనీసం తుగ్గలి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించకపోవడం చాలా దుర్మార్గమన్నారు. వైసిపి ప్రభుత్వం రైతన్నల ప్రభుత్వమని చెప్పుకోవడం తప్ప చేసిందేమీ లేదని వారు మండిపడ్డారు. రాబోయే ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వానికి ముగింపు తప్పదని వారన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు శ్రీనివాసగౌడ్,మునెప్ప,రవి,మసాల శీను,ప్రతాప్ యాదవ్,నాగరాజు,రజక్,మహేష్‌గౌడ్‌లతో పాటు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా మౌలానా అబుల్ కలాం అజాద్ జయంతి

నందికొట్కూరు,నవంబర్ 11,ప్రభాతవార్త: పట్టణంలోని శ్లోక సిబిఎస్ఇ పాఠశాలలో భారతదేశ మొదటి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం అజాద్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ డా.జె.శ్రీనివాసరెడ్డి మౌలానా అబుల్ కలాం అజాద్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతు అజాద్ స్వాతంత్ర సమరయోధుడుగా, బారత దేశ విద్యాశాఖ మంత్రిగా ఆయన సేవలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ శ్రీధర్‌రెడ్డి, డైరెక్టర్లు కవిత,శ్రీదేవిరెడ్డి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆయన అడుగుజాడల్లో ప్రతిఒక్కరు నడవాలలి

హొళగుంద,నవంబరు 11,ప్రభాతవార్త : మౌలానా అబుల్ కలాం ఆజాద్ 135వ జయంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఎం అమానుల్లా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా అమానుల్లా మాట్లాడుతూ అబుల్ కలాం ఆజాద్ 1988 నవంబరు 11న మక్కాలో జన్మించారన్నారు. దేశ మొట్టమొదటి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ మంత్రివర్గంలో తొలి విద్యాశాఖ మంత్రిగా భాద్యత చేపట్టారన్నారు. దేశంలో ఉన్న చారిత్రక సామాజిక పరిస్థితులకు అనుగుణంగా పాఠ్యాంశాలను నిర్ణయించడంలో కీలకపాత్ర పోషించారన్నారు. ఆయన జయంతిని జాతీయ విద్యాదినోత్సవంగా ప్రకటించిందన్నారు. ఆయన అడుగుజాడల్లో ప్రతిఒక్కరు నడవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పీరాసాబ్,పరసప్ప,ముస్తఫా,డ్రైవర్ మౌలా,ఎరుకుల బసవరాజు,చాకలి వెంకటేష్,బోయ మల్లయ్య,సిద్దమల్ల,రాజన్న,హరిజన బాబు,ఖలీల్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులపై కక్షసాధింపు చర్యలు సరికాదు

-ఈనెల 15న విజయవాడలో ధర్నా కార్యక్రమం
-149 నెలల డిఏ బకాయిలు చెల్లించండి

నంద్యాల విద్య, నవంబరు 11, ప్రభాతవార్త: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత ఉపాధ్యాయులపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని విద్యారంగ ఆర్థికపరమైన సమస్యలు పరిష్కరించకుండా నిర్లక్ష్య వైఖరీ కనబరుస్తున్నారని ఏపీటి ఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి కె శివయ్య, రామచంద్రారెడ్డిలు పేర్కొన్నారు. శనివారం నంద్యాల్లోని ఏపీటిఎఫ్ కార్యాలయంలో టీచర్లతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ప్రభుత్వం డిఏ బకాయిలు ఒక్కరూపాయి కూడ చెల్లించలేదని 149 నెలల డిఏ బకాయిలు వెంటనే చెల్లించాలని పెండింగ్‌లో ఉన్న పిఎఫ్ లోన్లు, ఏపీజిఎల్ఐ లోన్లు, సరెండర్ లీవ్‌లు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. పాత పెన్షన్ పునరుద్ధరించాలని ప్రిన్సిపాల్ ఉపాధ్యాయుల సర్వీస్‌రూల్స్ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ సమస్యల పరిష్కారం కోసం విజయవాడలో ఈనెల 15న జరిగే ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో భాస్కర్‌రెడ్డి, వీరేశ్వర్‌రెడ్డి, సుందర్‌రావు. రంగనాయకులు, నౌమాన్ బాష, వెంకటరాముడు, రాజశేఖర్, ముస్తాఫా, మల్లేశ్వర్‌రెడ్డి, తిమ్మారెడ్డి, దస్తగిరి, జానీబాష, రాంమద్దిలేటి, తిమ్మారెడ్డి, నూరుళ్ళ, వెంకటేశ్వర్లు, వెంకటరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వపు విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నందికొట్కూరు,నవంబర్ 11,ప్రభాతవార్త: పట్టణంలోని సి.ఎస్.ఐ.పాఠశాలలో 1981-91 పూర్వపు విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో ఎక్కడెక్కడో వివిధ ప్రాంతాలలో ఉద్యోగస్తులుగా, వ్యాపారవేత్తలుగా స్థిరపడిన వారంత ఒకే వేదికపై కలిసి ఎంతో ఆనందంగా ఒకరినొకరు తమ విశేషాలు తెలుసుకొని ఓ పండుగల తమ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. అనంతరం తమకు విద్యను నేర్పి మృతి చెందిన ఉపాధ్యాయులకు, మృతి చెందిన తమ స్నేహితులకు ఘనంగా నివాళీలు అర్పించారు. అలాగే ఉన్న ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉమ, శ్రీనివాసరావు, శ్రీధర్, వహీద, రత్నస్వామి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు భరత్‌భూషణ్, పూర్వపు విద్యార్థులు మల్లికార్జునరెడ్డి, అయ్యన్న, మహాబాష, నాగరాజు,హానుమన్న, రత్నాకర్, మనబోలు వెంకటరమణ, వాసు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్తు తరాలకు తెలుగు వెలుగులు నింపాలి

నంద్యాల విద్య, నవంబరు 11, ప్రభాతవార్త: భవిష్యత్తు తరాలకు తెలుగు వెలుగులు పంచుతూ తెలుగుబాషా వైభవాన్ని చాటడమే సాహితీస్రవంతి ధ్యేయమని రాష్ట్ర కార్యదర్శి జంధ్యాల రఘుబాబు పేర్కొన్నారు. శనివారం విద్యసాహిత్యం అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిధులు రామకృష్ణ విద్యాసంస్థల చైర్మన్ డా.రామకృష్ణారెడ్డి, ఐఎంఏ రాష్ట్రశాఖ అధ్యక్షులు డా.జి రవికృష్ణ, సాహితిస్రవంతి జిల్లా అధ్యక్షులు శ్రీనివాసమూర్తిలు ప్రసంగించారు. జాతీయ విద్యాదినోత్సవాన్ని పురష్కరించుకొని మౌలాన అబ్దుల్ కలాం అజాద్ చిత్రపటానికి ముత్తోజీ వీరబ్రహ్మం, అముదాల మురళీ, అన్నెం శ్రీనివాసరెడ్డి, మాదాల శ్రీనివాసులు, నీలకంఠమాచారిలు నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగులోనే విద్య బోధన కొనసాగిస్తే వారు విద్యపట్ల ఆకర్షితులు అవుతారని పర్కొన్నారు. జిల్లాస్థాయి విస్తృతస్థాయి సమావేశంలో సాహితీసంఘం కార్యవర్గ సమావేశాన్ని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా శ్రీనివాసమూర్తి, ఉపాధ్యక్షులుగా అన్నెం శ్రీనివాసరెడ్డి, మాదాల శ్రీనివాసులు, మణిశేఖర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా డా.నీలం వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శులు శేషఫణి, మహాబూబ్‌బాష, సరస్వతీ, కమిటీ సభ్యులుగా నీలకంఠమాచారి, నరేంద్ర, మరియదాసు, రమేష్, రామచంద్రమూర్తి, సుధీర్, కన్నయ్య, బాబాఫకృద్దీన్, కళ్యాణ్, మధుసూధన్, జనార్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జూపూడి ప్రభాకర్ వెంటనే బ్రాహ్మణులకు క్షమాపణలు చెప్పాలి

ఆదోనిటౌన్, నవంబర్11, ప్రభాతవార్త; ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బ్రాహ్మణులకు ఎమ్మెల్యే పదవుల నుంచి గ్రామస్థాయి సర్పంచుల వరకు వివిధ హోదాల్లో వివిధ పదవులను కట్టబెట్టి బ్రాహ్మణులకు విశేష ప్రాధాన్యత కల్పిస్తూ గౌరవిస్తుంటే నోటితుత్తర ఎక్కువైన జూపూడి ప్రభాకర్ లాంటి వారు బ్రాహ్మణులపైన ఇష్టమొచ్చినట్లు అవాకులు చవాకులు మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వెల్లాల మధుసూదనశర్మ తెలిపారు. శనివారం నెల్లూరు జిల్లా కావలి పట్టణంలో వైఎస్సార్సీపీ చేపట్టి సామాజిక సాధికారిక బస్సు యాత్రలో జూపూడి ప్రభాకర్ మాట్లాడుతూ బాపనోళ్లు మన పిల్లల కాళ్లు పట్టుకొని చెప్పులు తొడిగించుకునే స్థాయికి మన ఎస్సీ ఎస్టీ కులాలను తీసుకొచ్చారని మాట్లాడి వైఎస్సార్సీపీ పార్టికి తీవ్రంగా నష్టం కలిగించేలా జూపూడి మాట్లాడారన్నారు. ఈ విషయాన్ని వైఎస్సార్సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గమనించి జూపూడి ప్రభాకర్‌తో వెంటనే బ్రాహ్మణులకు క్షమాపణలు చెప్పించాలని మధుసూదనశర్మ డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో ఎవరు ఏదైనా మాట్లాడుకోవచ్చు,, విమర్శలు చేసుకోవచ్చు కానీ తమ కులాన్ని గొప్పగా చెప్పుకోవాలనే తాపత్రయంలో ఎదుటివారి కులాలను చులకన చేసి మాట్లాడే హక్కు జూపూడికి ఏ రాజ్యాంగం కల్పించిందో సమాధానం చెప్పాలని మధుసూదనశర్మ సూటిగా ప్రశ్నించారు. రాష్ట్రంలో ఏం పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలో చేరిపోయి పదవుల కోసం రాజకీయ వ్యభిచారం చేసే జూపూడి బ్రామ్మణులకు క్షమాపణలు చెప్పకపోతే కచ్చితంగా రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు, నిరసనలు చేస్తామని ఆయన హెచ్చరించారు.

మహిళా హక్కుల సాధనకై పోరాటం సాగిద్దాం

కోడుమూరు,నవంబర్ 11, ప్రభాతవార్త : మహిళా హక్కుల సాధనకై పోరాటం సాగిద్దామని ఆంధ్రప్రదేశ్ మహిళా సంఘం అధ్యక్షులు బి.జె.సువర్ణ,కార్యదర్శి విజయభారతి, రాజేశ్వరీలు పిలుపునిచ్చారు. సాంఘిక ఇంద్రజిత్తు గుప్తా నగర్‌లో శనివారం కోడుమూరు మండల మహిళా సంఘం నూతన కార్యవర్గం ఎన్నికను నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ మహిళా సంక్షేమంపై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయన్నారు. పాలకులు అనుసరిస్తున్న విధానాల వల్ల నేడు ఎక్కడా కూడా మహిళలకు రక్షణ లేకుండా పోయిందని ఆందోళనవ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన దిశ చట్టం వల్ల ఒరిగింది ఏది లేదని విమర్శించారు. పాలక ప్రభుత్వ వైఫల్యాల మూలంగా మహిళలపై ఆరాచకాలు,అత్యాచారాలు, అఘ్యాత్యాలు పేట్రేగిపోతున్నాయని ఆరోపించారు. అందుకే మహిళ హక్కుల సాధనకై మహిళలంతా సంఘటితంగా పోరాటాలు సాగించాలని చెప్పారు. ఈ సమావేశంలో మహిళా సంఘం నాయకులు సరోజమ్మ,ఈరమ్మ,వెంకటేశ్వరమ్మ, మంజులమ్మ,వరలక్ష్మీ,సుంకమ్మ,సాంఘిక సిపిఐ నాయకులు రాజు,క్రిష్ణ,శేషు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర రాజకీయాలలో కీలకంగా వ్యవహరిస్తున్న ఆత్మకూరు వైసిపి నాయకుడు

వైసిపి అభివృద్ధి కార్యక్రమాలో చురుకుగా పాల్గొంటున్న తిమోతి

ఆత్మకూరు నవంబర్11,ప్రభాతవార్త: వైసిపి ప్రభుత్వంలో అందరికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన నవరత్న సంక్షేమ పథకాలు అర్హులైన లబ్దిదారులకు చేరవేస్తూ మరోవైపు అన్ని సామాజిక వర్గాల ప్రజలను రాజకీయంగా, ఆర్థికంగా చైతన్య వంతం చేసేందుకు గత మూడు నెలల క్రితం రాష్ట్ర వ్యాప్తంగా వైసిపి పార్టీలో నామినేటేడ్ పదవిలో అవకాశం దక్కించుకున్న ముఖ్యమైన నేతలకు రాష్ట్రంలో ఓ ప్రత్యేక గుర్తింపు వచ్చిందని చెప్పవచ్చు. ఇందులో భాగంగా శనివారం వైసిపి నంద్యాల జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరి ఆత్మకూరు మాజీ వార్డు కౌన్సిలర్ తిమోతి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి అంజాద్ భాష, ఎంఎల్‌సి ఇసాక్‌తో కలసి ఓ కార్యక్రమానికి హాజరైయ్యారు. ఈ సందర్భంగా తిమోతి మాట్లాడుతూ రాష్ట్ర అసెంబ్లీ ఎథిక్స్ కమిటి చైర్మన్, శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్‌ఏ శిల్పా చక్రపాణిరెడ్డి ఆశీస్సులతో రాజకీయంగా ముందుకు వెళ్తూన్నాని తెలిపారు. రాష్ట్రంలో పార్టీ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలో విస్తృతంగా ప్రచారం చేసేందుకు పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటునన్ని తెలిపారు. నంద్యాల జిల్లా ఇంచార్జ్ మంత్రికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లాలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా గెలుపించుకునే విదంగా దళిత సామాజిక వర్గానికి చెందిన ఓటరులందరిని చైతన్యం చేస్తూ వైసిపి కార్యక్రమాలో కీలకమైన రాజకీయాలు కొనసాగించడం జరుగుతుందని పత్రిక ముఖంగా తెలియజేశారు.

కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మౌలాన అజాద్ వేడుకలు

నంద్యాల హాస్పటల్, నవంబరు 11, ప్రభాతవార్త: నంద్యాల పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా పిసిసి ప్రధాన కార్యదర్శి డా.చింతలమోహన్‌రావు, రాష్ట్ర కార్యదర్శి మస్తాన్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మౌలాన అబ్దుల్ కలాం పూర్తిజీవితాన్ని దేశం కోసం, దేశ రక్షణ కోసం అంకితం చేసిన మహానుభావులని కొనియాడారు.ఈసందర్భంగా సీనియర్ జర్నలిస్టులను సన్మానించారు. కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

శ్రీశ్రీశ్రీ భక్తకనకదాసు జయంతిని అధికారికంగా నిర్వహించాలి

కర్నూలు అర్బన్, నవంబరు 9, ప్రభాతవార్త: శ్రీశ్రీశ్రీ భక్త కనకదాసు జయంతిని 30-11-2023న మన రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాని ఏపీ రాష్ట్ర కురవయువజన సంఘం అధ్యక్షుడు బత్తిని కిరణ్‌కుమార్ అన్నారు. ప్రతి అన్ని గౌవర్నమెంటు ఆఫీసులలో స్కూల్స్‌లో యూనివర్శిటిల్లో శ్రీశ్రీశ్రీ భక్త కనకదాసు జయంతిని అంగరంగవైభవంగా జరపాలని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి, కర్నూలు జిల్లా కలెక్టరు డా.జి.సృజన, బిసి వెలేఫర్ అఫీసరు వెంకలక్ష్మమ్మకు లిఖితపూర్వకంగా ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే ఆంధ్రప్రదేశ్‌లో కురువ కమటీ అధికంగా ఉండడం మన జిల్లాలో కురువ కులస్థులకు విద్య వైద్య ఆర్థిక సామాజిక వ్యవసాయ పరంగా కమ్యూనిటీ డెవలప్‌మెంటు అవడానికి ప్రభుత్వం సహకరించాలన్నారు. శ్రీశ్రీశ్రీ భక్త కనకదాసు జయంతి రోజున అప్పటి కలెక్టరు కోటేశ్వర్‌రావు కురువ కమ్యూనిటి డెవలప్‌మెంటుకు రెండు ఎకరాల స్థలం కేటాయిస్తామని హామి ఇచ్చారని ఈసందర్భంగా గుర్తుచేశారు. ఈవిషయం బిసి వెల్ఫేర్ అఫీసర్ వెంకట లక్ష్మమ్మకు లిఖితపూర్వకంగా వినతిపత్రం సమర్పించామని కురువ యువజన సంఘం అధ్యక్షుడు తెలిపారు. ఈకార్యక్రమంలో జాతీయ సంగోలి రాయన్న, సేనా ఉమ్మడి కర్నూలు జిల్లా అధ్యక్షులు రంగస్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి మురళీమోహన్, యువజన సంఘం వెల్దుర్తి మండలం గిరి, తదితరులు పాల్గొన్నారు.

వార్తా ప్రభావం..
విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంపై ఏడి విచారణ

మద్దికెర,నవంబరు 11,ప్రభాతవార్త మండల పరిధిలోని అగ్రహారం గ్రామంలో సొంత ఖర్చులతో నిర్మించుకున్న విద్యుత్ స్థంబాలకు రూ.2లక్షలు డిమాండ్ చేశారు ఎస్టిమేషన్ దరఖాస్తు చేసుకుని మూడు నెలలు గడిచిన అనే శీర్షిక శనివారం వార్త పత్రికలో ప్రచురితమైన విషయం పాఠకులకు విధితమే. వార్త కథనానికి స్పందించిన విద్యుత్ ఏడి ఖాజావలి శనివారం వచ్చి విచారణ చేపట్టాడు. అక్కడున్నటువంటి విద్యుత్ స్థంబం ఎంతవరకు ప్రమాదమో అని పరిశీలించాడు. ప్రస్తుతం గ్రామంలో 11కెవి విద్యుత్ వైర్లు ఉన్నాయని వీటిని మరోదారిలో మళ్లించే విధంగా ప్రయత్నం చేస్తామని ఈ ఇంటికి ప్రమాదం పొంచి ఉంది కనుక త్వరలో ప్రమాదం జరుగకుండ పనులు చేపడతామని అన్నారు. ఇక్కడున్నటువంటి మరిన్ని సమస్యలను జిల్లా ఉన్నత స్థాయి అధికారికి తెలియజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో లైన్‌మెన్ హనుమంతు,రామచంద్ర,ఫిర్యాదుదారులు ఆనంద్,రాంబాబు,గోవిందులు వున్నారు.

లయన్స్‌క్లబ్ అధ్వర్యంలో జాతీయ విద్యాదినోత్సవ వేడుకలు

నంద్యాల విద్య, నవంబరు 11, ప్రభాతవార్త: స్వాతంత్ర్యం వచ్చిన తరువాత విద్యావ్యాప్తికి విశేష కృషిచేసిన వ్యక్తి మౌలాన అబ్దుల్ కలాం అజాద్ అంటూ ఆయన పుట్టిన రోజు దినోత్సవాన్ని జాతీయ విద్యాదినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించుకోవడం ఎంతో ఆనందదాయకమని ఐఎంఏ రాష్ట్రశాఖ అధ్యక్షులు గుర్రాల రవికృష్ణ పేర్కొన్నారు. శనివారం లయన్స్‌క్లబ్ అధ్వర్యంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి పిట్టం వెంకటసుధాకర్‌రెడ్డి, సోమేసుల నాగరాజు, చంద్రమోహన్‌ల అధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లలడుతూ ఈసంవత్సరం విద్యాదినోత్సవ ప్రత్యేక నినాదం ఎంబ్రేస్ ఇనోవేషన్‌లో భాగంగా సృజనాత్మకత అభ్యుదయ బోధన పద్ధతులకు ప్రాధాన్యత విధానంలో ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. విద్యావ్యాప్తికి కృషిచేయడంతో పాటు ఐఐటిలు, సాహిత్య సంగీత, నాటక, లలితకళల అకాడమీలు ఏర్పాటు చేసిన ఘనత మౌలాన అబ్దుల్ కలాం అజాద్ అంటూ పేర్కొన్నారు. కార్య క్రమంలో ఎంవి రమణయ్య, సి లాలుస్వామి తదితరులు పాల్గొన్నారు

వైసీపీ పార్టితోనే వ్యవసాయ రంగానికి ప్రోత్సాకాలు

క్రిష్ణగిరి,నవంబర్11,ప్రభాతవార్త : వైసీపీ పార్టితోనే వ్యవసాయ రంగానికి అధికంగా ప్రోత్సాహకాలు అందుచున్నాయని మండల యం.పి.పి కంగాటి వెంకటరామిరెడ్డి అన్నారు.శనివారం మండల పరిదిలోని ఆలంకొండ గ్రామంలో వ్యవసాయంలో రైతులు ఉపయోగించే ఎద్దుల బండ్లు,పురుగుల నివారణకు స్ప్రే మందులు కొట్టే స్ప్రే పంపులు,వర్షంనకు పండిన పంటలు తడవకుండా కప్పి ఉంచే టార్పా లిన్‌లను ఆయన మండల వైసీపీ కన్వీనర్ ఆర్.బి వెంకటరాముడుతో కలిసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ మా ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాదాన్యం ఇస్తున్నామన్నారు.రైతు భరోసా,పంటలకు భీమా,సున్నా వడ్డీతో వ్యవసాయ రుణాలు,ఇవే కాక అనేక పథకాలు ఇస్తున్నామన్నారు.అనంతరం సబ్సిడిపై వచ్చిన 14 ఎద్దుల బండ్లను,6స్ప్రే పంపులను,3 ఆయిల్ ఇంజన్లను,టార్పాలిన్లను రైతులకు పంపిణీ చేశారు.ఈ కార్య క్రమంలో ఐ.డబ్ల్యు.యం.పి టి.ఓ లక్ష్మణనాయుడు,వెలుగు సి.సి నంజిరెడ్డి,వైసీపీ నాయకులు కుమార్,సుదర్శన ఆచారి,గుడెంపాడు శ్రీనాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వాకిన్ ఇంటర్వ్యూ మెరిట్ లిస్టు విడుదల

కర్నూలు అర్బన్, నవంబరు 11, ప్రభాతవార్త: కర్నూలు వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి గత వారం నిర్వహించిన వాకిన్ ఇంటర్వ్యూ ఎస్ఎన్‌సియు/ఎన్ఆర్‌సి స్టాఫ్ నర్సు పోస్టులకై అభ్యర్థుల మెరిట్ లిస్టు జాబితాను విడుదల చేసినట్లు తెలిపారు. వివరాలు కర్నూలు.ఏపి.జిఓవి ఇన్‌వెబ్‌సైట్‌లో పెట్టడం జరిగింది. ఏదైనా ఏదైనా అభ్యంతరాలు ఉన్నచో అప్లికేషన్ సమర్పించిన సమయంలో 14-11-2023లోగ జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారికి తెలియజేయాలి. జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి డా.రామగిద్దయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

మఠం వీరబ్రహ్మం అస్తుల అక్రమదారులపై చర్యలు తీసుకోవాలి

ఆళ్లగడ్డ, నవంబరు 11, ప్రభాతవార్త: పూర్వికుల నుండి సంక్రమించిన మఠం వీరబ్రహ్మం పీఠం అస్తులపై అధికారులు స్పందించి విచారణ చేసి అక్రమదారులపై చర్యలు తీసుకోవాలని మఠం వీరబ్రహ్మంపీఠం ఐదవ పీఠాధిపతి మఠం అశోక్‌కుమార్ కోరారు.శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ మా పూర్వికుల నుండి సంక్రమించిన భూములు రుద్రవరం మండల పరిధిలోని నరసాపురం గ్రామంలో సర్వేనం.316, ఖాతా నం.599 నందు 4.57 ఎకరాలు భూమి మఠం అశోక్‌కుమార్ పేరుతో పట్టాదారు పాసుబుక్కులు, రికార్డలు కలిగి ఉన్నామన్నారు. అయితే మాకు సంబంధించిన భూములు కడప జిల్లా కందిమల్లాయ్యపల్లె శ్రీమద్విరాట్‌పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కాలజ్ఞానపీఠం మేనేజ్‌మెంటు మా

శ్రీ మద్దిలేటి స్వామికి రూ.2.41లక్షల ఆదాయం

బేతంచెర్ల,నవంబం11,ప్రభాతవార్త: ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన శ్రీ మద్దిలేటి లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి శనివారం రూ. 2,41,645ల ఆదాయం చేకూరినట్లు ఈవో పాండురంగారెడ్డి,ఆలయ చైర్మన్ బి.సీతారామచంద్రుడులు తెలిపారు.వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారికి వివిధ రూపాల్లో మొక్కులు చెల్లించుకున్నారు. స్వామివారి దర్శనం టిక్కెట్లు,లడ్డూ ప్రసాదాల విక్రయాలు,వివిధ సేవా టిక్కెట్లు,విరాళాల ద్వారా ఈ మొత్తం చేకూరినట్లు వారు తెలిపారు.కర్నూలు బుధవారపేటకు చెందిన ప్రభుత్వ ప్రింటింగ్ ప్రెస్ రిటైర్డ్ ఉద్యోగి రాజశేఖర్ స్వామివారికి 20గ్రాముల బంగారు గొలుసును సమర్పించినట్లు వారు తెలిపారు.దాతను శాలువతో సన్మానించి స్వామివారి ప్రత్యేక ఆశీర్వచనాలను అందజేయడం జరిగింది.

టపాసులు కాల్చే వారు అప్రమత్తంగా ఉండాలి

డీయస్పీ శివనారాయణస్వామి

ఆదోనిటౌన్, నవంబర్11, ప్రభాతవార్త; బాణసంచా దుకాణాల్లో నిబంధనలను పాటించాలని, ప్రజలు బాణాలు కాల్చేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకొని అప్రమత్తంగా ఉండాలని డీయస్పీ శివనారాయణస్వామి అన్నారు. శనివారం పట్టణంలోని మున్సిపల్ క్రీడా మైదానంలో దీపావళి పండగ సందర్భంగా 10 బాణసంచా అమ్మకాల దుకాణాలను ఏర్పాటు చేశారు. ఈ మేరకు ఆ దుకాణాలను డీయస్పీ తనిఖీలు నిర్వహించారు. 10 దుకాణాల్లో నిబంధనల ప్రకారం ఎలాంటి అగ్ని ప్రమాదం జరగకుండా ఏర్పాటు చేశశరని తెలియజేశారు. ముందుగా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలుపుతూ క్రాకర్స్ కాల్చేటప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ఆయన వివరించారు. అంతేగాకుండా బాణసంచా దుకాణదారులు అప్రమత్తంగా ఉంటూ నిబంధనలను పాటించాలన్నారు. ఎక్కువ ధరకు అమ్మకూడదని సూచించారు. సంబంధిత అధికారులు దుకాణాల వద్ద ఫైర్ సేఫ్టీ తదితర నిబంధనలు ఏర్పాటు చేయాలన్నారు. పిల్లల వద్ద పెద్దలు ఉంటూ బాణాలు కాల్చాలని, పైకి ఎగిరే బాణాలు క్రీడా మైదానంలో మాత్రమే కాల్చాలన్నారు. బాణసంచా కాల్చేటప్పుడు ప్రతిఒక్కరూ నీటిని అందుబాటులో ఉంచుకోవాలన్నారు. డీయస్పీతో పాటు టూటౌన్ సీఐ శ్రీనివాసనాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

దీపలక్ష్మీ నమోస్తుతే..!

మనిషిలోని రాక్షస ప్రవృత్తిపై దూసిన
చురకత్తి దీపావళి..
అధర్మంపై ధర్మం, అన్యాయంపై న్యాయం..
మూర్ఖత్వంపై వివేకం, చెడుపై మంచి
విజయం..
అదే నిజమైన తిమిర సంహారం..
అందుకే..
"తమసోమా జ్యోతిర్గమయా" అంది వేదం..
కానీ..
మానవత్వం కనుమరుగై..రాక్షస ప్రవృత్తే
ఫ్యాషనై పోయింది..
దాడులు, హత్యాయత్నాలు..అత్యాచారాలు..
మహిళా అధికారులపై దౌర్జన్యాలు..
పెచ్చుమీరి వికటాట్టహాసం చేస్తున్నా..
హామీలిచ్చి గద్దెనెక్కాక తెప్ప తగలేసిన..
నేటి పాలకుల్లో పశు మనస్థత్వమే
తొంగి చూస్తోంది..
ఆ పాపాలకే నరకాసురుడిని వధిస్తే..
ఇన్ని పాపాలు చేసిన నరుల సురలనేం
చేయాలి..
రాచరికంలో చంపడమే రాజమార్గం..
కరువుపై విజయం సాధించి..మతాబు
వెలిగిద్దాం..
అవినీతి, అక్రమాలపై సంధిద్దాం..
అదే దీపావళి అంతరార్థం..

కొమ్మురామన్న, ప్రభాతవార్త, కోసిగి.

సర్జికల్ వేస్ట్‌తో ప్రజల ప్రాణాలతో.. చెలగాటం

సర్జికల్ వేస్ట్ తో ప్రజల ప్రాణాలతో అదికారులు చెలగాటము అడుతున్నారా? ఎక్కడి నుండో అక్కడకు తెచ్చి వాటిని కాల్చుతుండటముతో అక్కడి ప్రజలు అనారోగ్యము పాలు అవుతున్నారు. దీనిని బట్టి చూస్తే సింగం సినిమాను తలిపించే విదముగా ఉంది. ఇది ఎక్కడో కాదు నంద్యాల డంప్ యాడులో నిత్యము చోటు చేసుకుంటుంది.

నంద్యాల,నవంబరు 11,ప్రభాతవార్తప్రతినిధి : వివరాలోకి వెళ్లితే నంద్యాలోని వివిద అసుపత్రులనుండి వచ్చే సర్జికల్ వేస్ట్ డంపింగ్ యార్డులో కాల్చడముతో అందులో నుండి వెలువడే పొగతో చిన్నారుల ప్రాణాలు బలి తీసుస్తున్న నేపద్యములో కళ్లకు కట్టిన నట్లు సింగం సినిమా చూపిస్తున్నారు. అ సినిమాలో మెడికల్ మాఫీయా అస్టేలియాలు వున్న అసుపత్రుల నుంచి వచ్చే సర్జికల వేస్ట్‌ను కంటైనర్ల ద్వారా ఇండియాకు తరలించి ఇక్కడ గుట్టచప్పుడు చెత్తకు నిప్పుపెట్టు తీరులాగే ఇక్కడ నంద్యాలో కూడా అదే తీరు చేస్తున్నారనే అరోపనులు ఉన్నాయి. ఈ నేపద్యములో మున్సుపల్ సమావేషాలు జరిగిన ప్రతిసారి ప్రతిపక్ష కౌన్సిల్ సభ్యులు నాగార్జున ఈ సర్జికల్ వేస్ట్‌చెత్తపై ప్రశ్నల వర్షము కురిపిస్తునే ఉన్నారు. కాని అక్కడ అదికారులు మాత్రమే దాని గురించి పట్టించుకున్న డాఖనాలు లేవు.ఇదే మంటే అ సమయంలో ప్రతిపక్ష సభ్యులు మాట్లాడుతుంటే మైక్ కట్ చేయడము తప్ప చర్యలు మాత్రము శూన్యమనే వాదనలు ఉన్నాయి. డంపింగ్‌యాడులో ఏమి జరుగుతుంది ఇందులో పలు అనుమానాలు ఉన్నాయి. ముఖ్యంగా నంద్యాలోని ప్రముఖ అసుపత్రుల నుండి ట్రాక్టర్ల ద్వారా కింద సర్జికల్ వేస్ట్ పైబాగాన చెత్త కప్పుకుని వస్తున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి. ఎవరైన అడిగితే డంపు యాడు చెత్త అని సమాదానము దాటవేస్తున్నారు. దానికి తీసుకుని వెల్లి అక్కడ కాల్చుతుండటముతో అందులో నుండి వెలవడే దురువాసనకు చిన్నారులకు పలు వ్యాదులు ప్రభలుతున్నాయనే వాదనలు వినిపిస్తున్నాయి.ఈ సర్జికల్ వేస్ట్‌ను చెత్తతో కలిపి కాల్చుతున్నారనే విమర్శలున్నాయి.దీని నుండి వచ్చే పొగతో చాలా మంది అనారోగ్యము పాలు అవుతున్నారు. అసలు సర్జికల్ వేస్ట్ అంటే చాలా మందికి అర్థము కావడములేదు. ఏమంటే పెద్ద పెద్ద అసుపత్రుల్లో రోగులకు వాడిన పారవేసిన సూదులు, గ్లౌజులు,మాస్కులు, కాటన్, సెలైన్ బాటిల్స్ అపరేషన్ చేసిన తొలగించిన పదార్థాలు టాబ్లెట్స్,సిరప్‌లు, ప్లాస్టిక్ కవర్లలో చుట్టి వస్తున్నాయి. ప్రభుత్వం నిబందన ప్రకారము ప్రతి అసుపత్రిలో రోజు వచ్చే సర్జికల్‌వేస్ట్‌ను పోల్యూషన్ బోర్డుకు సంబందించిన వాహనములో సేకరించి ఏ రోజు అరోజు సర్జికల్‌వేస్టును కాల్చిపడేయాలనే నిబందన వుంది. కాని నంద్యాలల్లో కొన్ని పెద్ద అసుపత్రుల నుంచి పట్టపగలు యదేశ్చంగా ట్రాక్టర్లతో ఈ సర్జికల్ వేస్టును ప్రతి రోజులు మిట్ట మద్యహ్నాము డంపింగ్ యాడుకు తరలిస్తున్నారు. ఈ డంపింగ్ యాడు సుమారు నంద్యాలలో 14 ఎకరాల్లో ఉంది.ఇన్ని ఎకరాల్లో ఉన్న కూడా ఇలాంటి అసుపత్రు నిర్వాకమువల్ల యాడు పూర్తిగా నిండి పోయింది.ఇక్కడ సుమారు 56వేల మెట్రిక్ టన్నుల చెత్తను తొలగించడానికి ప్రభుత్వం దాదాపు రూ 5.50 కోట్లు విడుదల చేసినట్లు ప్రభుత్వం అదికారులే చెబుతున్నారు. ఈ ఏడాది పిబ్రవరిలోనే ఈ నిదులకు సంబందించి చెత్తను తొలగించడానికి ఇచ్చిన గడువు కూడా ముగిసినట్లు సమాచారము.అయితే ఈ కోట్లు ఏమైనాయో తెలియదు కాని అప్పటి నుండి చెత్తను తొలగించిన డాఖనాలు కనిపించలేదు. డంపింగ యాడు ఇంత కథ నడుస్తున్నా ఎవరికి తెలియదుకాబోలు.కొన్ని అసుపత్రుల వద్ద చెత్త పన్నుతో పాటు అసుపత్రి పరిస్థితిని బట్టి డబ్బులు వసూలు చేసినట్లు నట్లు తెలుస్తోంది. పూర్తి పెద్ద అసుపత్రులతో అయితే అదిక మొత్తంలో వసూలు చేస్తున్నారనే గుసగుసలు వినిపిస్తున్నాయి.అసుపత్రుల నుండి డబ్బులు తీసుకుంటున్నారు కాని బిల్లులు కూడా ఇవ్వడము లేదనే అరోపనులు వినిపిస్తున్నాయి.కొన్ని అసుపత్రుల నుండి చెత్త పన్నుతో పాటు సర్జికల్ వేస్టుకు ప్రత్యేకంగా డబ్బులు వసూలు చేస్తున్నారనే అరోపనలు వినిపిస్తున్నాయి.అసలు సర్జికల్ వేస్టు యాడు చేరవేసే విషయంలో తప్పు ఎవరిది యాజమాన్యముదా?లేక అదికారులుదా? సిబ్బందిదా?ప్రజల ప్రాణాలతో చెలగాటము అదేది ఎవరు అనేది అంతు చిక్కని ప్రశ్న? అయితే సర్జికల్ వేసుట ఇక్కడి నుండే కాదు కర్నూలు నుండి వస్తున్నదనే వాదన కూడా ఉంది.ఇక్కడ వేసే వేస్టును ఎక్కడ కాల్చుతున్నారు.ఎక్కడనుండి దురువాసన వెలువడుతుంది.అయితే నంద్యాల జిల్లా అయింది కాని చాలా కారా ర్యలయాలు ఇంకా కర్నూలులోనే ఉన్నాయి. పొల్యూషన్,ఫుడ్ సేఫ్టీ కార్యాలయం నంద్యాలకు అందుబాటులో లేదు. మరి ఇంత జరుగుతున్నా ఇక్కడి మున్సుపల్ శాఖ ఏమి చేస్తుందనే అరోపనలు ఉన్నాయి.జ చూద్దాం ఏమి చేస్తుందో మరీ?

మౌలాన అబ్దుల్ కలాం ఆదర్శాలకు పాఠశాలలు

నంద్యాల క్రైం, నవంబరు 11, ప్రభాతవార్తః మౌలనా అబ్దుల్ కలాం ఆదర్శాలకు అనుగుణంగా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి మార్చారని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి అన్నారు. శనివారం ఆర్ఎఆర్ఎస్ నందు భారతరత్న అబ్దుల్ కలాం జయంతి జాతీయ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరయి మాట్లాడారు ముందుగా ఎమ్మెల్యే రవి, మాజీ ఉర్దు ఆకాడమీ చైర్మన్ డా.నౌమాన్‌లు మౌలాన అబ్దుల్ కలాం అజాద్‌కు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే శిల్పా రవి మాట్లాడుతూ మౌలాన అబ్దుల్ కలాం విద్యాశాఖమంత్రిగా పనిచేసి తన జీవిత కాలంలో విద్యారంగానికి చేసిన కృషిని పురష్కరించుకొని జాతీయ విద్యదినోత్సవం జరుపుకుంటున్నారని తెలిపారు విద్యారంగంలో చేసిన సేవలు ఎనలేనివని ప్రశంసించారు. స్వాతంత్ర్యం అనంతరం భారతదేశంలో అజాద్ గ్రామీణ పేదలకు మరియు బాలికలకు విద్యవయోజన అక్షరాస్యత 14 సంవత్సరాల పిల్లలకు ఉచిత తప్పనిసరిగా ప్రాథమిక విద్య, మాండ్యమిక విద్య, వృత్తిపరమైన శిక్షణతో సహా వివిధ రంగాలపై ఆయన ప్రత్యేక దృష్టిసారించారన్నారు. మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విద్యారంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకురావడం జరిగిందని ముఖ్యంగా 18 పాఠశాలలను నాడు నేడు కార్యక్రమం ద్వారా ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను ఏర్పాటు చేయడమే కాకుండా పాఠశాలల్లో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసిన ఘనత వైసీపీ ప్రభుత్వానికి దక్కిందన్నారు. విద్యార్థులకు మంచీ జీవితాలను ఇచ్చిన వ్యక్తి జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. అమ్మఒడి ద్వారా రూ.15 వేలు పేద కుటుంబాలకు చెందిన పిల్లలను చదివించుకునేందుకు ఉపయోగపడుతుందన్నారు. రూ.470 కోట్లతో మెడికల్ కళాశాలను ఏర్పాటు చేయడమే కాకుండా త్వరగా క్లాసులు ప్రారంభించారన్నారు. ఇంత పెద్ద అభివృద్ధి జరుగుతుంటే కొందరికి కనబడలేదనట్లు అసత్య ప్రచారాలు చేస్తున్నారని అందోళన వ్యక్తం చేశారు. ఏవరు ఏమనుకున్నా సంద్యాల అభివృద్ధి పనుల గురించి ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా, డిఆర్వో పుల్లయ్య, డిసిహెచ్ డా.జప్రుల్లా, జాకీర్, కౌన్సిలర్ చంద్రశేఖర్, ఎంఇఓ బ్రహ్మం, సాయిరాంరెడ్డి, విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

టిడిపి ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి పనులకు రంగులు మారుస్తున్న వైసిపి

ఆదోని రూరల్,నవంబరు 11,ప్రభాతవార్త : గత టిడిపి ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి పనులకు వైసిపి ప్రభుత్వం ఊసరవెల్లిలా రంగులు మారుస్తుందని టిడిపి ఇంచార్జ్,మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు అన్నారు. శనివారం మండల పరిధిలోని బసాపురం గ్రామంలో భవిష్యత్తుకు గ్యారెంటీ బాబు షూరిటీ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి సూపర్ సిక్స్ పథకాలను లబ్దిదారులకు వివరించడం జరిగింది. ఈ సందర్భంగా మీనాక్షినాయుడు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో అభివృద్ధి ఎక్కడా కనిపించడం లేదని ఈ ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యమని అవినీతికి కేర్‌ఆఫ్ అడ్రస్‌గా ఏపి మొదటి స్థానంలో ఉందన్నారు. టిడిపి ప్రభుత్వంలో చేస్తున్న పనులకు వైసిపి ప్రభుత్వం రంగులు మారుస్తుందన్నారు. చంద్రబాబును కక్ష్యపూరితంగానే అరెస్టు చేసి జగన్ శునకానందం పొందారన్నారు. ఎన్నికుట్రలు చేసినా 2024లో మళ్లీ చంద్రబాబు సిఎం అవుతారని ధీమా వ్యక్తం చేశారు. గత టిడిపి ప్రభుత్వంలో ఉన్న సంక్షేమాన్ని మరియు అభివృద్ధిని కొనసాగిస్తూ జనసేన టిడిపి ఉమ్మడి మేనిఫెస్టో అమలు చేస్తామని తెలియజేయడం జరిగిందన్నారు. టిడిపి సీనియర్ బసాపురం రామస్వామి,సత్తన్న,శివరుద్రయ్య,పరశురాం,రమణ,రంగన్న,తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్ చౌదరి,బసాపురం టిడిపి నాయకులు,కార్యకర్తలు,మహిళలు తపల్గొన్నారు.

ప్రజా సంక్షేమంతోనే ముందుకు

- ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి

చాగలమర్రి,నవంబం11, ప్రభాతవార్త: ప్రజా సంక్షేమ పథకాలతోనే వైసీపీ ప్రభుత్వం ముందుకు వెలు తుందని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజే ంద్రారెడ్డి పేర్కొన్నారు.శనివారం మండలంలోని గొట్లూరు,కలుగొట్లపల్లె గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యేకు సర్పంచ్‌లు లక్కిరెడ్డి శ్రీలత,ఈదుల దస్తగిరిరెడ్డి, ఉపసర్పంచ్ వెంకట సుబ్బారెడ్డి,గ్రామ వైసీపీ నాయకులు జగదీశ్వరరెడ్డి,బ్రహ్మానందరెడ్డి,ఎంపిపి వీరభద్రుడు,మండల కన్వీనర్ కుమార్‌రెడ్డిల ఆధ్వర్యంలో నాయకులు,కార్యకర్తలు ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు.అనంతరం ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను,వారికి అందించిన ఫలాలను ప్రజలకు వివరిస్తూ వారి నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.గడప గడపలో ప్రజల నుంచి వచ్చిన సమస్యలను అధికారులు వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో నాయకులు తులసిరెడ్డి,శివారెడ్డి,చంద్రశేఖర్‌రెడ్డి,సుధాకర్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి,రమణారెడ్డి,ప్రతాప్‌రెడ్డి,మహేశ్వరరెడ్డి,శ్రీనివాసులరెడ్డి,లక్కిరెడ్డి నరసింహారెడ్డి,సురేష్‌రెడ్డి,వినయ్‌కుమార్‌రెడ్డి, స్వామిరెడ్డి,బొల్లవరం శ్రీనివాసరెడ్డి,జయరామ్ పెద్దయ్య,దస్తగిరి,వెంకటసుబ్బయ్య,పెద్ద రాముడు, వెంకట్రామిరెడ్డి,ఎంపిడివో మహబూబ్ దౌలా,ఏఈలు కొండారెడ్డి,షాజహాన్,జగ్గయ్య,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుడిగా మద్దిరాల మద్దిలేటి

అవుకు, నవంబం11, ప్రభాతవార్త: అవుకు పట్టణంలోని మదర్ మోడల్ ఇంగ్లిష్ మీడియం హైస్కూల్ ఉపాధ్యాయుడు మద్దిరాల మద్దిలేటికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును శనివారం బనగానపల్లె నియోజకవర్గ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మరియు టీచర్ ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డిల చేతుల మీదుగా ప్రదానం చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ స్కూల్ మేనేజ్‌మెంట్ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లాస్థాయిలో ఉపాధ్యాయులకు అవార్డులను ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా మదర్‌మోడల్ ఇంగ్లిష్ మీడియం హైస్కూల్ ఉపాధ్యాయులు మద్దిరాల మద్దిలేటి మరియు ప్రసన్నలకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను ప్రదానం చేశారు.ఈ సందర్భంగా మదర్‌మోడల్ హైస్కూల్ కరస్పాండెంట్ ఎం.శ్రీనివాసులు మరియు హెడ్‌మాస్టర్ మురళీమోహన్,ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మదర్‌మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు విజయ్,కొండన్న,మనోహర్, బాలదస్త గిరి,విజయ్,ఉపాధ్యాయునిలు విశాలాక్షి,జ్యోతి,ఉషారాణి,సునీత,సరళ, రామలక్ష్మి,మెహరూన్, రూబీనా, సుబ్బమ్మ తదితరులు పాల్గొన్నారు.

సినీ అర్టిస్టు చంద్రమోహన్‌తో అనుబంధం మరువలేనిది

-మాజీ రాజ్యసభ సభ్యులు టీజి వెంకటేష్

కర్నూలు విద్య, నవంబరు 11, ప్రభాతవార్తః సినీ అర్టిస్టు చంద్రమోహన్ మృతి తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని ఆయనతో ఉన్నటువంటి అనుబంధం మరిచిపోలేనిదని మాజీ రాజ్యసభ సభ్యులు టీజి వెంకటేష్ అన్నారు. శనివారం సాయంత్రం ఆయన మీడియాతో మాట్లాడుతూ చంద్రమోహన్ మృతికి దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తు సంతాపం తెలిపారు. అనంతరం సినీనటుడు చంద్రమోహన్‌తో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. తాను చదువుకుంటున్న రోజుల్లో విద్యార్థి నాయకుడిగా ఆధోనిలో అడిటోరియం నిర్మాణానికి పూనుకున్నామని టీజి వెంకటేష్ తెలిపారు. అడిటోరియం నిర్మాణానికి అవసరమైన నిధులు సమకూర్చిచేందుకు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశామని ఈకార్యక్రమానికి చంద్రమోహన్ తన టీమ్ అంతా తీసుకొని అధోనికి వచ్చారని టీజి తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న సందర్భంగా చంద్రమోహన్‌కు ఆయన సభ్యుల పారితోషకం ఇవ్వబోతే ఆయన సున్నితంగా వద్దు అని చెబుతూ విద్యార్థులు వీరు మంచి కార్యక్రమానికి పూనుకున్నారు. నేను పారితోషకం తీసుకోకపోవడమే మీకు చేస్తున్న ఆర్థికసాయం అని చెప్పి తన గొప్పమనసును చాటుకున్నారని టీజి వెంకటేష్ తెలిపారు. సినీ పరిశ్రమల్లో ఎంతో కష్టపడి పైకి వచ్చిన వ్యక్తి చంద్రమోహన్ అని 175 సినిమాల హీరోగా చేసి 950కి పైగా సినిమాల్లో క్యారెక్టర్ నటుడిగా గుర్తింపు తెచ్చుకుంటున్న వ్యక్తి అని చంద్రమోహన్ అని టీజి కొనియాడారు. తాను అరుదుగా కలుస్తున్నప్పటికి తననే పరిశీలనగా చుస్తున్న వారిని ఎందుకు అలా గమనిస్తున్నావ్ అనివారిని అడిగితే మీరు ఒక పారిశ్రామిక వ్యక్తిగా రాణిస్తున్నారు గదా మీ హావభావాలను గమనిస్తు రేపు అలాంటి క్యారెక్టర్ చేయాల్సివస్తే ఎలా చేయాలని అని గమనిస్తున్నామన్నారు. సినీపరిశ్రమలో బాగ స్థిరపడ్డాక డబ్బులు ఎక్కడ ఇన్వెస్ట్‌చేయాలని అని తనను సలహాలు అడిగేవారని ఆయనకు భూముల మీద పెట్టుబడి పెట్టమని సలహాఇచ్చేవాడినని టీజి తెలిపారు. అంతటి అనుబంధం ఉన్న చంద్రమోహన్ చనిపోవడం తనకు ఎంతో బాధ కలిగిస్తుందని ఆయన ఆత్మకు శాంతికలగాలని ప్రార్థిస్తున్నట్లు టీజి తెలిపారు.

పలుకూరులోబాల్యవివాహము స్పందించిన కలెక్టరు

బాలికలను నంద్యాల కస్తూబా పాఠశాలకు తరలింపు

నంద్యాల,నవంబరు 11,ప్రభాతవార్త : బాల్యవివాహాలు చట్ట రీత్యా నేరమని కుండ బద్దలు కొట్టినట్లు నిత్యము చెబుతున్న గ్రామాల్లో రోజుకు ఏదో ఒక చోట ఇలాంటి వివాహాలు జరుగుతునే ఉన్నాయి.ముఖ్యంగా ముస్లీం కమ్యునిటీలో అదికముగా గ్రామాల్లో ఇలాంటి వివాహాలు జరుతున్నాయి అలాంటిదే పలుకూరులో బాల్య వివాహము జరుగుతున్నది కలెక్టరు దృష్టికి రావడము అయన వెంటను అవివాహమును అపాలని ఐసిడియస్ శాఖకు అదేశాలు జారీ చేయడము వారు వివాహమును అపి బాలికను కస్తూబా పాఠశాలకు తరలించిన సంఘటన శుక్రవారము చోటు చేసుకుంది. బనగానపల్లె మండలంలోని పలుకూరు గ్రామంలో 14 సంవత్సరాల సానియా అనే 6వ తరగతి చదవుతున్న బాలిక చదువు మాని వేయడముతో అబాలికకు వివాహము చేయడానికి నిర్ణయించి జోనాపురము గ్రామానికి చెందిన 30సంవత్సరాల బాబా ఫక్రుద్దీన్‌కు ఇచ్చి వివాహము చేసేందుకు శుక్రవారము 11గంటలకు ముహూర్తం నిర్ణయించారు. ఇంతలో ఎవరో గుర్తు తెలియిని వ్యక్తి విషయాన్ని జిల్లా కలెక్టరు మనజీర జిలానీ సామూన్ దృష్టితీసుకో ళ్లారు. దీనికి వెంటనే స్పందించి అయన ఐసిడి యస్ శాఖను అలర్టు చేశారు. కలెక్టరు అదేశాల మేరకు డిసిపిఓ శారద, ఐడిసియస్ సిడిపిలో ఉమా మహేశ్వరీ మండల రెవెన్యు అదికారి డిసిపియు సిబ్బంది శ్వేత నరసింహ,చైల్డుఫండ్ హెల్పేలైన్ డిస్టక్ కోఆర్డినేటరు సుంకన్న బిబి యాక్సిన్‌టు జిస్టిస్ ఫర్ చిల్డన్ ప్రోగ్రాం డిస్క్ కోఆర్డినేటరు వెంకట తిమ్మారెడ్డి పోలీసు సిబ్బంది పలుకూరుకు చేరుకున్నారు. అప్పటికే పెళ్లి సంబరాల్లో ఉన్న వారు ఒక్కసారిగా అవాక్కు అయ్యారు. నిఖాకు సిద్ధంగా ఉన్న వివాహమును బంద్ చేయించి ఇరువర్గాలకు వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. పెళ్లికూతురుకు, పెండ్లి కుమారుడికి కౌన్సిలింగ్ ఇచ్చి ఇద్దరిని ఒప్పించడవ ఉతో పాటు ఇరువర్గాల తల్లిదండ్రులను కూడా ఒప్పించి వివాహమును రద్దు చేయించారు. అనంతము పెళ్లి కుమార్తె సానియాను కలెక్టరను వద్దకు తీసు కుని వెళ్లగా బాలిక కోరిక మేరకు వైయస్ నగరులో ఉన్న మైనార్టి కస్తూరిబా పాఠశాలకు తరలించారు.

ఘనంగా మౌలానా అబుల్ కలాం అజాద్ జయంతి

ఆదోనిలీగల్, నవంబర్11, ప్రభా తవార్త; భారతదేశ మొట్టమొదటి విద్యాశాఖ మంత్రి మౌలానా అబ్దుల్‌కలాం ఆజాద్ 135వ జయంతిని పురస్కరించుకొని ఆదోని కాంగ్రెస్ పార్టీ కార్లా యంలో కాంగ్రెస్ పార్టీ నాయ కులు శనివారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆదోని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి దేవిశెట్టి ప్రకాష్, కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ చైర్మన్ ఎండీ నూర్ మాట్లాడుతూ మౌలానా అబ్దుల్ కలాం భారతదేశనికి స్వాతంత్ర్యం కోసం మహాత్మాగాంధీ, పండిట్ జవహార్ లాల్ నెహ్రూతో కలిసి ఎన్నో స్వాతంత్ర్య ఉద్యమాల్లో పాల్గొన్నారన్నారు. అలాగే నెహ్రూ క్యాబినేట్‌లో మొట్టమొదటి భారతదేశ విద్యాశాఖ మంత్రిగా దేశ విద్యా వ్యవస్థలో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చి విద్యా వ్యవస్థ నేడు పటిష్టంగా ఉండడానికి మౌలానా అబ్దుల్‌కలాం ఆజాద్ ఎంతో కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి బి.తాయన్న, ఎస్సీ సెల్ మండల ప్రెసిడెంట్ నెట్టేకల్ హనుమంతు, టౌన్ మైనార్టీ ఉపాధ్యక్షులు హుసే న్‌బాషా, జిల్లా మైనార్టీ కార్యదర్శి బేగ్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఖలందర్, సీనియర్ నాయకులు కుప్పగల్ అయ్యప్ప, కల్లుబావి రామన్న, అమరావతినగర్ రామకృష్ణ, నిజాం, మహబూబ్‌బాషా, దొడ్డనకేరి లక్ష్మన్న, బల్లేకల్ నరసయ్య, దానప్ప, షేక్, బల్లేకల్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికే గడప గడపకు మన ప్రభుత్వం

:- కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్

కర్నూలు రూరల్,నవంబరు 11,ప్రభాతవార్త : ప్రజా సమస్యల పరిష్కారం కొరకే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ అన్నారు. శనివారం మండల పరిధిలోని గార్గేయపురం గ్రామంలో సచివాలయం-2 పరిధిలో ఉన్న బిసి కాలనీలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే సుధాకర్‌కు గ్రామస్తులు,వైసిపి నాయకులు,కార్యకర్తలు పెద్దఎత్తున హాజరై ఘనస్వాగతం పలికారు. ఎమ్మెల్యే ప్రతి ఇంటిని కలియతిరుగుతూ అక్కచెల్లెమ్మలు,అన్న దమ్ములు,వృద్ధులు,వికలాంగులను ఆప్యాయంగా పలకరిస్తూ వైసిపి అధికారం చేపట్టిన నాటి నుండి నేటి వరకు ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ద్వారా ఎంత మొత్తం నగదు వారి ఖాతాలో జమ అయిందో వివరించి ప్రతి ఇంటికి బుక్‌లెట్‌ను అందచేశారు. అలాగే బిసి కాలనీలో కొన్ని ఇళ్లకు రోడ్డు సౌకర్యం కల్పించాల